SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

# ఆంధ్రపత్రిక

Regd. H NO 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 157

విజయవాడ, శనివారం 7—9—1968 THE ANDHRAPATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు

ఆంధ్రపత్రిక చందా వివరాలు

| | పోస్టుద్వారా రు. పై | విజంటుద్వారా రు. పై. |
|---|---|---|
| 1 సంవత్సరము | 62–00 | 44–00 |
| 6 నెలలు | 31–00 | 22–00 |
| 3 నెలలు | 15–50 | 11–00 |
| 1 నెల | 5–25 | 3–75 |

మేనేజరు, ఆంధ్రపత్రిక




# జాతీయ ప్రణాళికలో దుర్భిక్షం నివారణకు ప్రత్యేక పథకం ఉండదు

## ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుని స్పష్టీకరణ

### కేంద్ర సహాయంలో కోటాయించే పరిశాతంలోనే పథకాలు వేసుకోవచ్చని రాష్ట్రాలకు సూచన

### 13న ముఖ్యమంత్రుల సమావేశంలో కేంద్ర సహాయం పంపిణీ తీరునిర్ణయం: సొంతసాధనసంపత్తిని బట్టే రాష్ట్ర ప్రణాళికల పరిమాణం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 6: దేశంలోని కొన్ని సంక్లిష్ట ప్రాంతాలలో దుర్భిక్ష పరిస్థితుల నిర్మూలనకు జాతీయ ప్రణాళికలో ప్రత్యేక పథకాన్ని ఒకటి చేర్చే అవకాశం లేదని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా॥ డి. ఆర్. గాడ్గిల్ నేడు ఇక్కడ స్పష్టంచేశారు.

అయితే రాష్ట్రాలలో ప్రత్యేకమైన సమస్యలను ఎదుర్కొనడానికి కేంద్రం సహాయంలో 10 శాతం కేటాయించడం మంచిదని జాతీయ అభివృద్ధి మండలి ప్రణాళికా సంఘానికి ఆదేశం ఇచ్చిందని ఆయన తెల్పారు. తమ ప్రాంతాలలో దుర్భిక్షం ప్రత్యేక సమస్యలని ఏ రాష్ట్రాలైనా భావిస్తే ఇలా కేంద్ర సహాయంలో కేటాయించే పరిశాతంలోంచి దుర్భిక్ష నివారణకు వినియోగించేందుకు పథకాలను రూపొందించు కోవచ్చునని తెల్పారు.

నాలుగవ ప్రణాళికలో రాష్ట్రాలకు కేంద్రం ఇచ్చే సహాయం నిర్ణీతమైన మొత్తంగా ఉంటుందనీ, అంటే బ్లాక్ గ్రాంట్లుగాను, అప్పుల రూపంగాను ఉంటుందనీ, కాబట్టి ఆయా రాష్ట్రాల ప్రణాళికల పరిమాణాలు అంతరంగికంగా అవి సమకూర్చుకోగల ద్రవ్యాధార సంపత్తిపై ఆధారపడి ఉంటాయి. స్థానిక పరిస్థితులను బట్టి రాష్ట్రాలు తమ తమ ప్రణాళికల లక్ష్యాలను స్వేచ్ఛగా నిర్వచించుకోవచ్చు. వెనుకటి లాగ పథకాలు ఒకే ప్రమాణం ఉండవలసి లేదు.

అంటే దీని అర్థం ప్రణాళికా రచనలో రాష్ట్రాలకు సంపూర్ణమైన స్వేచ్ఛ ఇవ్వడమేనా? అని ఒక పత్రికా ప్రతినిధి ప్రశ్నించగా, ప్రణాళికా సంఘం ప్రాధాన్యక్రమాన్ని స్థూలంగా నిర్దేశిస్తుందనీ, అలా స్థూలంగా నిర్దేశించిన అర్హతలకు లోబడి రాష్ట్రాలు తమ ప్రణాళికలను రూపొందించు కోవలసి వుంటుందని శ్రీ గాడ్గిల్ చెప్పారు.

సెప్టెంబరు 13వ తేదీన జరిగే జాతీయ అభివృద్ధి మండలి తాలూకు ముఖ్యమంత్రుల సమావేశంలో రాష్ట్రాలకు కేంద్ర సహాయం పంపిణీ పద్ధతి రూపొందించబడుతుందని శ్రీ గాడ్గిల్ తెలియజేశారు.

ప్రాంతీయ అసమాన తల కారణాలు ఏమిటో తెలియ జేస్తూ రిజర్వు బ్యాంకు తయారు చేసిన నివేదికను కూడా ముఖ్యమంత్రుల సభ పరిశీలిస్తుంది. ప్రాంతీయ వ్యత్యాసాలు తొలగించే ఉద్దేశంతో, రాష్ట్రాల తలసరి ఆదాయాన్ని లెక్కకట్టే కొత్త పద్ధతి కూడా తయారు చేయబడిందనీ, తలసరి ఆదాయం తక్కువగా ఉన్న రాష్ట్రాలకు ఎక్కువ సహాయం లభిస్తుందనీ చెప్పారు.

ఆంధ్రసహా అనేక రాష్ట్రాలను ఇప్పుడు తాము సందర్శించడానికి కారణం నాల్గవ పంచ వర్ష ప్రణాళిక రచన సందర్భంగా ఆయా రాష్ట్రాలలో అభివృద్ధిని, వాటి ప్రత్యేక సమస్యలను స్వయంగా తెలుసుకోవాలనేనని శ్రీ గాడ్గిల్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా ప్రణాళికలను రూపొందించే కార్యక్రమం ప్రారంభించబడినందుకు ఆయన సంతృప్తి ప్రకటించారు.

రాష్ట్ర మంత్రులు, అధికారులతో ఆయన చర్చలు జరిపిన సందర్భంలో ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి రంగాలలోని స్టీల్—వోవర్ పథకాలు ఇతర రంగాలకు అవరోధం కలిగించే విధంగా రాష్ట్ర ప్రణాళికపై ప్రభావాన్ని కలిగి ఉండవచ్చునని ఆయనకు తెలియ జేయబడింది.

స్టీల్—వోవర్ పథకాలు అల పరకు పూర్తి అవుతున్న దశలో ఉన్నప్పటికీ, ప్రయోజనకర ఫలితాలు కలిగిస్తున్నప్పటికీ, మార్పు చెందుతున్న దశలో రాష్ట్ర వనరులపై ఒత్తిడి సంభవించడం అనివార్యమని డాక్టర్ గాడ్గిల్ చెప్పారు.

ఈ విషయంలో వనరుల సర్దుబాట్లను గురించి ప్రణాళికా సంఘం తగిన శ్రద్ధ తీసుకోగలదని కూడా ఆయన చెప్పారు.

రాష్ట్రాల ప్రణాళికా వనరులను ఇతోధికం చేసే సమస్యపై తీవ్ర పరిశీలన జరుగుతున్నదని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు పేర్కొన్నారు.

గత మూడు ప్రణాళికలలోను కొన్ని రాష్ట్రాలు కేంద్రానికి అధిక మొత్తం బకాయిలు చెల్లించ వలసి ఉన్నవని ఆయన తెలిపారు.

బకాయిలను తిరిగి చెల్లించ వలసిందిగా కేంద్రం పత్రికా చేయడం వల్ల రాష్ట్రాలు ఆర్థిక వనరులు దెబ్బతింటున్నవని ముఖ్యమంత్రులు ఫిర్యాదు చేస్తున్నారు.

ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటన పెట్టి, కొద్ది మాసాలలో పాక్షిక పరిష్కారం కనుగొనబడ గలదని తాను ఆశిస్తున్నానని డాక్టర్ గాడ్గిల్ అన్నారు.

వాగార్జునసాగర్ ప్రాజెక్టు త్వరగా పూర్తి కావడానికి ప్రణాళికేతర సహాయం లభిస్తుందాలని ఒక విశేష సభ్యుడు, డాక్టర్ గాడ్గిల్ సమాధానమిస్తూ, ప్రణాళికా సహాయం, ప్రణాళికేతర సహాయం విషయంపై ప్రబలమైన అపోహలు కలుగుతున్నవనీ, ప్రణాళికేతర సహాయమంటే ప్రస్తుత బడ్జెట్ ఖర్చు అనే అర్థమనీ, రెండు రకాల సహాయాలకు మార్గం ఒకటేనని వివరించారు.

కొన్ని పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం రెండు సాగడానికి ఈ ఏడాదిలో భారత ప్రభుత్వం 25 కోట్ల రూపాయలు ప్రత్యేకంగా కేటాయించినదనీ, దీనిలో వాగార్జునసాగర్‌కు 5.5 కోట్లు లభించ గలవని ఆయన తెలిపారు.

మరొక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, బ్యాంకులను జాతీయం చేయడం ద్వారా ప్రణాళికా వనరులను పెంచ గలమని తాను భావించడం లేదన్నారు.

మరొక ప్రశ్నకు గాడ్గిల్ బదులుచెబుతూ, వ్యవసాయాదాయంపై పన్ను విధించే ప్రతిపాదనను ముఖ్యమంత్రులు వ్యతిరేకించడానికి, పరిపాలనా సంబంధమైన చిక్కులు రాగలవనీ, కొంత మంది రైతులు ఈ పన్ను చెల్లించ గల స్థితిలో లేకపోవడం కారణంగా కనిపిస్తున్నదని అన్నారు.

కేంద్ర ప్రభుత్వమే ఈ పన్ను విధించవచ్చు గదా అన్న సూచనను గాడ్గిల్ సమాధానమిస్తూ ఇందులకూడా రాజ్యాంగపరమైన ఇబ్బందులు కలవనీ, అయినప్పటికీ కేంద్రము, రాష్ట్రాలు దీనికి సంబంధించి చానవాలు తెస్తే రాష్ట్రాల తరఫున కేంద్రమే ఈ పన్ను వసూలు చేయ గలదనీ, కాని ఈ సమస్యపై నిర్ణయానికి రావలసింది రాష్ట్రాలేనని ఆయన పేర్కొన్నారు.

## అన్నాదురై అమెరికా యాత్ర: శస్త్రచికిత్స నిమిత్తం

మద్రాసు, సెప్టెంబర్ 6 : ఆహారం మింగుడు పడటంలో అడ్డుపడుతున్న ఒక కండరాన్ని ఆపరేషన్ చేయించుకొనటానికై మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై మూడు నాలుగు రోజులలో విమానంలో అమెరికా వెళ్లబోతున్నారు.

శ్రీ అన్నాదురైను నిన్న మద్రాసు ఆస్పత్రిలో వైద్యులు పరీక్ష జరిపినప్పుడు ఈ అవాంచనీయ కండరం బయటపడింది.

శ్రీ అన్నాదురై ఆరోగ్యం గురించి నేడు జారీ చేసిన ఒక ప్రకటనలో ఆందోళన ఏమీ లేదనీ ఆయనఉల్లాసంగావున్నారనీ పేర్కొన్నారు

సున్నాసేటా రాష్ట్రంలోని రోచెస్టర్ నగరంలోని మాయో వైద్యశాలలో శ్రీ అన్నాదురైకు ఆపరేషన్ జరుగుతుందని తెలుస్తున్నది. శ్రీ అన్నాదురై వెంట ఆయన సన్నిహిత బంధువులు కొందరు వెడుతున్నారు.

శ్రీ అన్నాదురై అమెరికాలో వుండగా మద్రాసు ముఖ్యమంత్రి బాధ్యతలను ఎవరు చూస్తారు అన్నవిషయంపై యిచ్చట రాజకీయ వర్గాలలో విశేషంగా వూహాగానాలు చెలరేగాయి.

## పాకిస్తాన్ సేనల సర్వసన్నద్ధత

### అయూబ్ బెదిరింపు: భారత్ స్నేహధోరణిలో లేదని ఆరోపణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6

పాకిస్తాన్ సేనలు 'పూర్తి శక్తియుక్తులతో, దేశ భద్రతకు ఏర్పడే ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి సర్వసన్నద్ధంగా వున్నా'వని అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ప్రకటించారు.

'పాకిస్తాన్ రక్షణ దినోత్సవం' సందర్భంగా ఒక సందేశమిస్తూ, భారత్‌లోగల వివాదాలను 'గౌరవప్రదంగా' న్యాయ సమ్మతంగా, శాంతియుతపద్ధతిలో పరిష్కరించుకొనే మార్గాలను యిన్నిసంవత్సరాలుగా పాకిస్తాన్ పరిశోధిస్తూనే వున్నదని, కాని యిందుకు అవతలివైపునుంచి 'అర్థవంతమైన జవాబు' రాలేదని ఆయన పేర్కొన్నారు. పాకిస్తాన్‌లో శాంతియుత సహజీవనంవల్ల కలిగే ప్రయోజనాన్ని ఏదో ఒకరోజున భారత్ గుర్తించగలదన్న ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు.

భారతీయ పాలకులు తమ ప్రజల బాధలను పట్టించుకోకుండా శక్తివంతమైన యుద్ధ యంత్రాంగాన్ని నిర్మించడంలో నిమగ్నులై వున్నారని ఆయన ఆరోపించారు.

మూడు సంవత్సరాల క్రిందట జరిగిన భారత్—పాక్ సంఘర్షణ స్మారకంగా ప్రతి సంవత్సరం పాకిస్తాన్ సెప్టెంబర్ 6వ 'రక్షణ దినోత్సవం' జరుపుకుంటోంది,

రక్షణదినోత్సవం'గంభీరంగా ఉత్సాహంతో' జరుపబడుతున్నదని పాకిస్తాన్ రేడియో నేటి ఉదయం ప్రకటించింది.

దేశ సమగ్రతను పరిరక్షించడంలో కనిపనిచేయుచలసింది త్రివిధ బలాల ప్రధానాధికారులు పాక్ పౌరులను, సైనికులను తమ సందేశాలలో కోరారు.

సైనిక ప్రధానాధికారి నేటి ఉదయం బహ్మాండమైన సైనిక ప్రదర్శనను ప్రారంభించవలసివుంది. అది అంతకుముందు జరిగిన ప్రదర్శనకన్నా లక్షింటలోనే పెద్దదని పాక్ రేడియో ప్రకటించింది.

## విబంధరాజ్య శిఖరాగ్ర సభ

### టిటో ప్రతిపాదన గురించి ఢిల్లీకి వర్తమానం రాలేదట

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 : విబంధ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం జరగాలని శ్రీ టిటో చేసిన ప్రతిపాదన గురించి అధికార వర్తమానం ఏదీ అందలేదని విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి నేడు పేర్కొన్నారు.

చెకోస్లవేకియా పరిణామాలపై చర్చ జరపటానికి విబంధ రాజ్యాల సభ జరపాలని అధ్యక్షుడు టిటో ప్రతిపాదించినట్లు యుగోస్లావియానుంచి వచ్చిన వార్తలపేర్కొంటున్నది.

కొద్దికాలం క్రితం విబంధ రాజ్యాల శిఖరాగ్ర సభ జరపాలని శ్రీ టిటో ప్రతిపాదించారని విదేశాంగ ప్రతినిధి పేర్కొంటూ బహుశా ఆ సభను గురించే శ్రీ టిటో ఇప్పుడు ప్రస్తావించి ఉండవచ్చునని ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6: భారత విమాన బలాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అర్జున్‌సింగ్ అమెరికా, కెనడ, బ్రిటన్‌లలో 3 వారాలపాటు పర్యటించేందుకు ఈ ఉదయం బయలుదేరి వెళ్లారు. వెంట ఆయన భార్య, ఎయిర్ వైస్ మార్షల్ హెచ్. సి. దివాన్ ఉన్నారు.

## పాశ్చర్ సంస్థ అద్భుత కృషి

### వజ్రోత్సవాలను ప్రారంభిస్తూ రాష్ట్రపతి జాకీర్ హుసేన్ ప్రశంస

కూనూర్, సెప్టెంబర్ 6: దక్షిణభారత పాశ్చర్ సంస్థ వజ్రోత్సవాలకు రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుసేన్ నేడిక్కడ ప్రారంభోత్సవం చేస్తూ, తూర్పు ఖండంలో సూక్ష్మజీవుల పరిశోధనా కేంద్రాలలో అత్యుత్తమమైన వాటితో ఒకటైన యీ సంస్థకు భారతదేశంలో సూక్ష్మజీవుల పరిశోధనాభివృద్ధిలో ప్రముఖ పాత్ర వున్నదని చెప్పారు.

భారత దేశంలో సూక్ష్మజీవుల పరిశోధన పలుకారణాల రీత్యా ఇంకా బాల్య దశలోనే వున్నదని ఆయన అన్నారు.

సూక్ష్మజీవుల శాస్త్రంలో శిక్షణకు ఈ సంస్థ ఆదర్శప్రాయమైనదని ఆయన చెప్పారు.

ప్రపంచ ఆహారసంస్థవంటి అంతర్జాతీయ సంస్థలు, భారతీయ వైద్య పరిశోధనామండలి, రాష్ట్ర ప్రభుత్వాలు, దేశంలోని వివిధసంస్థలు ఈ సంస్థలో శిక్షణ సౌకర్యాలను ఉపయోగించుకొంటున్నాయని తెలిసి ఎంతో సంతోషం వేస్తున్నదన్నారు.

దేశంలోని విశ్వ విద్యాలయాలు ఈ సంస్థలోని పోస్టుగ్రాడ్యుయేట్ శిక్షణ కేంద్రాన్ని ఉపయోగించు కోవాలని ఆయన సూచించారు. ఇప్పుడు కొద్ది విశ్వవిద్యాలయాలు మాత్రమే ఈ శిక్షణ అవకాశాన్ని ఉపయోగించుకొంటున్నాయి.

గత సంవత్సరాలలో దక్షిణాదిలో ప్రజారోగ్యానికి సంబంధించిన వివిధ వ్యాధుల సమస్యలను గురించి పరిశీలన జరిపి సూక్ష్మక్రిములను గురించి తెలుసుకునేందుకే ఈ కేంద్రం ఉపయోగపడిందని, దేశంలోని యితర ప్రాంతాలు కూడా యిక్కడ గల సౌకర్యాలను ఉపయోగించుకోదగునని ఆయన అన్నారు.

సంస్థ సాధించిన గణనీయమైన పురోగతిని ఆయన ప్రశంసించారు.




## ఆంధ్రసహా అనేక రాష్ట్రాలలో దుర్భిక్షం: 2 కోట్ల ప్రజల దైన్యస్థితి

### రాష్ట్రానికి దిగుమతైన విదేశీమారకం మంజూరుపై కేంద్రం ఆలోచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6

ఆంధ్రప్రదేశ్‌లో నానాటికి దిగజారిపోతున్న మంచినీటి సదుపాయాల సమస్యను ఎదుర్కొనడానికి 64 రిగ్గులు దిగుమతి చేయాలని కేంద్ర ఆహారశాఖ కార్యదర్శి శ్రీ శివరామన్ చేసిన సిఫార్సు దృష్ట్యా, వాటి దిగుమతికి అవసరమైన విదేశీమారకాన్ని విడుదలచేసే విషయాన్ని కేంద్ర ఆర్థికశాఖ పరిశీలిస్తున్నది

ఇదిలా ఉండగా ఆంధ్రకు 4 రిగ్గులు పంపడానికి బీహార్ సంసిద్ధత తెలిపింది. రిగ్గులను యితోధికంగా రాష్ట్రానికి పంపించడానికి గల అవకాశాలను కూడా కేంద్రం పరిశీలిస్తున్నది.

### ఆంధ్రలో దుర్భిక్షం: 20 లక్షల మంది గురి

ఆంధ్రప్రదేశ్‌లోని 11 జిల్లాలలో ఎన్నడూ కనీ వినీ ఎరుగని స్థాయిలో ఏర్పడిన తీవ్ర దుర్భిక్షానికి 20 లక్షల మంది గురైనారు. దేశం మొత్తం మీద 2 కోట్ల మందికి పైగా దుర్భిక్షం తాండవ ఎదుర్కొంటున్నారని కేంద్ర ఆహార శాఖకు అందిన తాజావార్తలు తెలుపుతున్నాయి.

దుర్భిక్ష సహాయ చర్యలకు గాను కేంద్ర ప్రభుత్వం యింత వరకు 4.5 కోట్ల రూపాయల మేరకు ఆంధ్రప్రదేశ్‌కు మంజూరు చేసింది. (ఇందులో 3 కోట్ల రూపాయలు ఋణంగా, 1.5 కోట్ల రూపాయలు గ్రాంటుగా యివ్వబడ్డాయి.) రాష్ట్రంలో ఈ చర్యలకు ఖర్చుకు 5.5 కోట్ల రూపాయలు పరిమితిగా కేంద్రం నిర్ణయించింది. ఒరిస్సా, మైసూరు రాష్ట్రాలకు కూడా కేంద్రం సహాయం మంజూరు చేసింది. ఆయా రాష్ట్రాలు పర్యటించిన కేంద్ర బృందాల నివేదికలు ప్రాతిపదికగా ఈ మంజూరు జరిగాయి.

దుర్భిక్ష సహాయ చర్యలకు ఖర్చు పరిమితిని 7.08 కోట్ల రూపాయలకు పెంచవలసిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఆ కారణంగా అవసరాలను సవరింపు చేయడానికి మరొక కేంద్ర బృందం ఆంధ్రప్రదేశ్‌కు పంపబడుతున్నది.

ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, మైసూరులతో పాటు రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ కూడా దుర్భిక్షంలో పీడింపబడ్డాయి.

ఒరిస్సాలో 68 లక్షలమంది, పశ్చిమబెంగాల్‌లో 54 లక్షలమంది, మైసూరులో 21 లక్షల 50 వేల మంది, దుర్భిక్షం తాండవానికి గురైనారు.

మద్రాసు, అస్సాం, బీహార్, ఉత్తరప్రదేశ్, నాగభూమి, గుజరాత్ రాష్ట్రాలలో కొన్ని ప్రాంతాలు కూడా దుర్భిక్షానికి గురైనట్లు తెలుస్తున్నది.

ఈ ఏడాది వాతావరణ పరిస్థితులలో చిత్రమైన లక్షణం ఏమిటంటే పెక్కురాష్ట్రాలు ఒకే రాలంలో దుర్భిక్షానికి, వరదలకు గురికావడం.

ఈ రెండు రకాల విషమ పరిస్థితుల కారణంగా కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ ఖరీఫ్ పంటలను గురించి ఎలాంటి అంచనాలు వేయలేదు. పంటలకు కీలకమైన సెప్టెంబరు వానల దోరణిని ఆహారశాఖ ఆసక్తిలో గమనిస్తున్నది. సెప్టెంబరులో మంచివానలు పడితే పంటలు ఎండిపోకుండా రక్షింపబడతాయి. (యు. ఎస్. ఐ)

## కాంగ్రెస్ వాదుల కొట్లాట

### అయిదుగురికి గాయాలు: మద్రాసులో సంఘటన

మద్రాసు, సెప్టెంబరు 6 : తమిళనాడు కాంగ్రెస్ సంఘం కార్యాలయం ఉన్న సత్యమూర్తి భవన్ ముందు నేటి ఉదయం కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ జరగడంతో అయిదుగురికి గాయాలు తగిలాయి.

ఒక వర్గం వారు కామరాజు వ్యతిరేక నినాదాలు చేస్తుండగా 200 మంది వరకు గల రెండవ వర్గం వారు అభ్యంతరం తెలిపారు.

సుబ్రహ్మణ్యం వ్యతిరేక నినాదాలు చేస్తున్నందుకు మొదటి వర్గం వారు అభ్యంతరం తెలపడంతో 30 నిముషాలసేపు ముష్టి యుద్ధం జరిగింది.

రెండు వర్గాలను శాంత పరచడానికి కొందరు సీనియర్ నాయకులు విఫలయత్నం చేశారు.

కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ కామరాజు టి. ఎన్. సి. సి. కార్యవర్గం సమావేశంలో పాల్గొని తిరిగి వెళ్లిన అనంతరం పై సంఘర్షణ జరిగింది.

బయట విధి నిర్వహణలో ఉన్న పోలీసులు సత్యమూర్తి భవనం ముందు గుమికూడుతున్న జనాన్ని చెదరగొట్టడం ప్రారంభించగానే కొట్టుకొంటున్న కాంగ్రెస్ వాదులు భవనం ప్రాంగణంలోకి వెళ్లిపోయారు.

టి. ఎన్. సి. సి. అధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యం బయటకు వచ్చి రెండు వర్గాల వారిని శాంతపరచ ప్రయత్నించి విఫలులయ్యారు. అయితే కొంతసేపటికి సద్దు మణిగింది. బయటి జనం లోపలకు రాకుండా భవనం గేట్లను మూసివేశారు.

గాయపడిన వారిలో ఇద్దరిని ఆసుపత్రిలో చేర్చారు.

కాంగ్రెసువాదులు తమ విభేదాలనుగురించి బాహాటంగా పత్రికల ద్వారా గాని వేదికలద్వారా గాని చర్చించరాదని, పార్టీలోనే వాటిని పరిష్కరించుకోవాలని టి. ఎన్. సి. సి. కార్యవర్గం అంతకు ముందు ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

కార్యవర్గం సమావేశానంతరం శ్రీ సుబ్రహ్మణ్యం విభేదులతో మాట్లాడుతూ నాయకత్వాన్ని విమర్శించడానికి పత్రికలను, వేదికలను సాధనాలుగ ఉపయోగించరాదన్న తన అభ్యర్థనను పాటించడానికి కాంగ్రెస్ వాదులు అంగీకరించారన్నారు.

## శాస్త్రీయ రంగంలో స్వావలంబన

### ప్రధాని సూచన: విదేశాలపై ఆధారాన్ని తగ్గించాలని హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 : స్వదేశీ ఉద్యమాన్ని ప్రోత్సహించడానికి తగు శ్రద్ధ వహించవలసినదిగా కొత్తగా ఏర్పాటయిన శాస్త్రీయ, సాంకేతిక సంఘానికి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి సూచించారు.

మంత్రివర్గానికి సంబంధించిన శాస్త్రీయ సలహాసంఘంస్థానే పై సంఘాన్ని కొత్తగా ఏర్పాటు చేశారు. ఈ సంఘంలో 15 మంది సభ్యులు.

ఈ సంఘ కార్యకలాపాలను ప్రధాని ప్రారంభోత్సవం చేస్తూ, స్వావలంబనను, స్వదేశీ ఉద్యమాన్ని భారతజాతి ఆమోదించిందేనని, అది యిప్పటికీ కేవలం నినాదాలుగా మాత్రమే ఉన్నాయన్నారు. ఈ విషయాలలో ముందడుగు వేయలేకపోయినందుకు ఆమె ఆందోళన వ్యక్తం చేస్తూ, దీనిని అమలు జరిపే విధానాన్ని గురించి పరిశీలించవలసినదిగా యీ సంఘాన్ని కోరారు.

శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో లోపాలను కనుగొనేందుకు, యీ రంగాలను పూర్తిగా పరిశీలించాలనీ, తక్షణం పరిశీలించవలసిన విషయాలను కనుగొనాలనీ ప్రధాని కోరారు.

విదేశాల సాంకేతిక సహాయంపై ఆధారపడడాన్ని తగ్గించాలంటూ, సాల్వ ప్రణాళిక ఆశయాలకి యీ ఆధారంలో కనీసం సగమైనా తగ్గించాలన్న లక్ష్యాన్ని సాధించడానికి కృషిచేయాలని గుర్తుచేశారు.

సాంకేతిక అభివృద్ధికీ, సాంఘిక అవసరాలకు ముడిపెట్టాలంటూ, వనరులకొరత అవరోధంగా ఉన్నదనీ, అందువల్ల అభివృద్ధికి మంచి అవకాశంగల ప్రాంతాలను కనుగొనాలనీఅన్నారు.

ఈ సంఘం అధ్యక్షుడు అయిన ప్రణాళికా సంఘం సభ్యుడు డాక్టర్ నాగ్‌చౌధురి యీ సభకు అధ్యక్షతవహించారు. డాక్టర్ భగవంతం, డాక్టర్ విక్రమ్ సారాభాయ్‌తప్ప తక్కిన సభ్యులంతా సభలో పాల్గొన్నారు.

నాలుగవ ప్రణాళికకు అవసరమైన శాస్త్రీయ, సాంకేతిక అవసరాలైన, ప్రణాళికలో సాధించవలసిన లక్ష్యాలపైన ప్రధానంగా చర్చజరిగింది. 'సాస్కాసీయా' రూపొందించిన నివేదిక కూడా ప్రస్తావనకు వచ్చింది.

వాణిజ్య ప్రణాళిక స్థూలస్వరూపంలో శాస్త్రీయ, సాంకేతికరంగాలకు సంబంధించి, వేసిన అంచనాలపై నివేదికను అందజేయవలసినదిగా ప్రణాళికాసంఘాన్ని కోరాలని యీ సంఘం అభిప్రాయపడింది. ఇందువల్ల యీ రంగంలోని లోపాలను కనుగొని, వాటిని సరిదిద్దడానికి వీలుకలుగుతుంది.

---:o:---

కరాచీ, సెప్టెంబరు 6 : పెషావర్‌లోని ఖాన్ రాడర్ స్టేషనుకు సంబంధించిన ఉత్సవాలను నిలిపివేసుకొనే కార్యక్రమాన్ని అమెరికా ప్రారంభించినదని ఇక్కడి ఉర్దూ దినపత్రిక "మారాదుల్" నిన్న ప్రకటించింది.

పెషావర్‌లోని అమెరికా స్టేషనుకు 'లీజ్'ను పొడిగించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం నిరాకరించింది.

## చెకు నుంచి వార్సా సేనలు తక్షణమే వెడలాలి

### టిటో ప్రకటన: విబంధరాజ్యాల శిఖరాగ్రసభ వెంటనే ఏర్పాటు కావాలని సూచన

బెల్‌గ్రేడ్, సెప్టెంబర్ 6:

చెకోస్లావాకియాలో తిష్ఠవేసిన వార్సా రాజ్యాల సేనలు వెంటనే ఉపసంహరింపబడాలని యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో పేర్కొన్నారు.

బలవంతంపై జరిగిన ఒప్పందాలు గట్టివి కలుగనని ఆయన ఖండించారు.

బల ప్రదర్శనకు సంబంధించిన అన్ని రకాల విధానాలను రూపు మాపే లక్ష్యంతో విబంధ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం జరగాలని టిటో ప్రతిపాదించారు.

మాంటెనీగ్రో అధ్యక్షుడు మొన్నటి దాకా గౌరవార్థం నిన్న రాత్రి విందు జరిపిన సందర్భంలో టిటో మాట్లాడుతూ పైవిధంగా చెప్పారు.

అధ్యక్షుడు టిటో తన ప్రసంగంలో ఇంకా ఇలా తెలిపారు :

"చెకోస్లావాక్ ప్రజలకు వారి సమస్యలను వారే పరిష్కరించుకు, తమ సమస్యల పరిష్కార బాధ్యతను వారికే వదిలిపెట్టాలి. వారికి స్వాతంత్ర్యమైనంతగా సమాన, సహకారాలు అందజేయాలి. అదే సమయంలో వారి స్వాతంత్ర్యాన్ని గౌరవించాలి.

"ఒకరి వ్యవహారాలలో మరొకరు తలదూర్చరాదన్న సూత్రాన్ని, సోషలిజం సాధనలో స్వతంత్ర సంస్థా అనుసరించే పద్ధతులను గౌరవించాలని బ్రాటిస్లావా సమావేశంలో ఆమోదించబడింది. దాని వార్సా సంధి రాజ్యాలకు పై సూత్రాలకు భిన్నంగా ఉన్నది.

"ప్రస్తుత పరిస్థితిలో బలప్రయోగం విధానాన్ని, వలస తత్వ లవలేశాలను, వివిధ రూపాలలో ఉన్న పరయోవలస విధానాన్ని, జాతి వివక్షతను రూపుమాపేందుకు, యుద్ధ ప్రమాదాన్ని నివారించి, అర్థికాభివృద్ధికి హామీ ఉండేలాను ప్రపంచంలోని అభ్యుదయ శక్తులు పోరాడుతున్న కృషికి తోడ్పడేలాను విబంధ రాజ్యాల శిఖరాగ్ర సభను ఏర్పాటు చేయడం అవసరమని దాని నొక్కాడు.

"మూడు సంవత్సరాల అనంతరం కూడా, చెక్ ప్రజలకు, వారి ప్రతినిధులకు, ఆ దేశ కమ్యూనిస్టు పార్టీకి, శ్రామిక వర్గానికి వారి సమస్యలను స్వయంగా పరిష్కరించుకునే హక్కును గురించి రీతి. ఇందు నిమిత్తం వార్సా సేనలు అక్కడ నుంచి తక్షణమే అపసంహరించబడాలి. సమానహక్కుల ప్రాతిపదికపై జనవరిలో కమ్యూనిస్టుపోలిట్‌బ్యూరో మధ్య అభివృద్ధిపైన విశ్వాసం పునస్థాపితం కావడానికి అవసరమైన పరిస్థితులను నెలకొల్పాలి.

"ఈ నాడు అంతర్జాతీయ సంబంధాలలో ప్రజల హక్కులను సమర్థించడం, గౌరవించుకొనడం, స్వాతంత్ర్యాన్ని, స్వయాధిపత్యాన్ని

(మిగతా 4 వ పేజీలో)

పోడా గ్యాస

స్వచ్ఛమైన, శక్తివంతమైన సోడా(CO2)గాస్ సక్రమంగాసరఫరాచేయుటకు సంప్రదించండి. ఆసోసియేటెడ్ కెమికల్స్ అండ్ గాస్ఇండస్ట్రీస్, మంగళగిరి పోస్టు గుంటూరు జిల్లా.
డిపోలు:—విజయవాడ, నెల్లూరు, మద్రాసు, హైదరాబాద్.

ఎండలో డిగితే వాళ్ళకు కార్యోన్ముఖులవుతారు
అయణా
స్త్రీల ఆరోగ్య సౌభాగ్యానికి
ఇవ్వ నుండి ప్రసిద్ధిగాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేటు) లిమిటెడ్
100 రాజాజీ రోడ్ మదరాసు-17.

## నోటీసు

శ్రీ వి. ఎస్. చల్లం, జామి గ్రామం, విజయనగరం పోస్టు, వికాశపట్నం జిల్లా (ఆంధ్రప్రదేశ్) 1968 మార్చి 3 నాటి నుండి డ్యూటీకి రాక, పర్మిషన్ లేకుండా మరియు తగిన కారణం లేకుండా గైరు హాజరైనందువలన, యిట్టి అక్రమప్రవర్తనకై నెం. 78 తేది 21 మార్చి 1968 గల షాకాజీటు తయారుచేయబడి, సదరు నోటీసునందు "నీవు తీవు లేకుండా 1968 మార్చి 3 వ తేదీనుండి గైరు హాజరు అయి యున్నావు. నీ ప్రవర్తన, అనుమతిలేకుండా మరియు తగిన సంతృప్తికరమైన కారణము లేకుండా సర్టిఫైడ్ వర్క్స్ స్టాండింగ్ ఆర్డర్సు 21 (XXIX) క్లాస్ ప్రకారం 10 దినములకు మించి వరుసగా గైరు హాజరైనట్లుగాను" అని తెలియజేస్తూ, దానికి జవాబు కంపెనీలో రిజిస్టరు చేసిన అడ్రసునకు తిరుగు రసీదుగల రిజిస్టర్డు పోస్టులో పంపబడినదనియు,

చార్జిషీటు గల రిజిస్టరు ఉత్తరము జారీ కాకుండా, అడ్రసుదారు హాజరులో లేదనే పోస్టలీ ఎండార్సుమెంటుతో తిప్పి పంపివేయబడినదనియు,

కావున శ్రీ వి. ఎస్. చల్లంకు ఈ ప్రకటన నోటీసు ద్వారా తెలియజేయున దేమనగా, పైన తెలిపిన చార్జిషీటునందలి విషయములు 1968 సెప్టెంబరు 30 వ తేదీన బెల్‌పహార్‌నందున్న బెల్‌పహార్ రిఫ్రాక్టరీస్ లిమిటెడ్, బెల్‌పహార్ లేదా బెల్ షేర్ ఆఫీసరు వారి సమక్షమున ఉదయం 8 గంటలకు విచారింపబడుననియు, పైన తెలిపిన శ్రీ వి. ఎస్. చల్లం అను నతడు, తన డిఫెన్స్ సాక్షులతోపాటు (ఉన్నయెడల) సదరు విచారణకు హాజరై, అందులోపాల్గొన కోరదగినవాడనియు. అవిధముగా అతడు పాల్గొనని యెడల, సదరు విచారణ ఎక్స్‌పార్టీగా జరిపి, చార్జిషీటు ఎక్స్‌పార్టీగానే తీర్మానింపబడును. జనరల్ మేనేజరు,
బెల్‌పహార్ రిఫ్రాక్టరీస్ లిమిటెడ్
పి. ఒ. బెల్‌పహార్,
సంబల్పూరు జిల్లా (ఒరిస్సా).

## దక్షిణ మధ్య రైల్వే - టెండరు నోటీసు

(డివిజనల్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్) వారి కార్యాలయము, సికిందరాబాదు—25)
తేది: 31 ఆగస్టు 1968.

ఈ క్రింద తెలిపిన పనికి నిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లు 1968 సెప్టెంబరు 24వ తేది మ. 3 గంటల వరకు కోరబడుచున్నవి.

| పని పేరు | పని సుమారు విలువ | సెక్యూరిటి డిపాజిటు | ధరావతు | చెల్లించవలసిన పూర్తి ధరావతు మొత్తము |
|---|---|---|---|---|
| సికిందరాబాద్ (బి. జి)—రెండు స్టాల్లింగ్ సైడింగ్స్ ఏర్పాటు సందర్భముగా 24 యూనిట్లు పైవు I(M/S) క్వార్టర్సునిర్మాణము. | 1,30,000 | 650 | 2600 | 3250 |

ఇతర వివరములు, టెండరు ఫారములను రు 2/—(రెండు రూపాయలు) మాత్రము నగదు రూపంలో స్వయంగా వెళ్లించి డివిజనల్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్) వారి కార్యాలయము దక్షిణ మధ్య రైల్వే, సికిందరాబాద్ నుంచి పొందవచ్చును.

టెండరు ఫారములు పోస్టు ద్వారా 16—9—68 మ. 12—00 గం. వరకుమాత్రమే పంపబడును. అటు తర్వాత స్వయంగా అడిగిన వారికి 23—9—1968 తేది మ. 12—00 గం. వరకు జారీ చేయబడును.

## తిరుమల - తిరుపతి దేవస్థానములు, తిరుపతి

### అమ్మకపు నోటీసు

తిరుపతి, టి. టి. డి. వారికి చెందిన లూప్ క్రింద వివరించిన గ్రామమందలి భూములు, కొత్తకోట గ్రామములో ఆ అంబుటము యెదురుగా తెలుపబడిన తేదీన మ॥ 2 గంటలకు, ఇందుకై నియమింపబడు దేవస్థానము అధికారిచేత, బహిరంగ వేలములో విక్రయింపబడును. పాటలో పాల్గొన దలచినవారు పాట పాడుటకు అర్హత పొందుటకై, పాటల సడుపు అధికారివద్ద రు. 500 (అయిదువందల రూపాయలు) మాత్రము ధరావత్తుగా చెల్లించవలెను. ఈ యేలము దేవస్థానమునకు సదరు భూములపై ప్రస్తుతముగల హక్కులతోను, మరియు, కొనగోలుదారు భూముల స్వాధీనమునకు, పట్టా పొందుటకు తగిన యేర్పాట్లు తాచే చేసికొను పరతుతోను నడుపబడుచున్నది. ఈ వేలము తగిన అధికారి అంగీకారమునకు లోబడియే నడుపబడును. ఏకారణములు తెలుపకుండా, తిరుపతి టి. టి. దేవస్థానము ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, హెచ్చు పాటనుగాని లేక మరియేయితర పాటనుగాని, కొట్టివేయు అధికారమును రిజర్వు చేసికొనియున్నారు. పాట తనపేర కొట్టివేయబడగానే హెచ్చు పాటదారు, తన డిపాజిట్టు మొత్తము గాకుండా పాట మొత్తములో సగము భాగమును వెంటనే చెల్లించి, పాట ఆమోదింపబడిన యేడు దినములలోగా మిగిలిన మొత్తము చెల్లించవలెను. సేలుడీడ్ వ్రాసికొనుటకు స్టాంపు పేపరును హెచ్చు పాటదారే భరిస్తూ, రిజిస్ట్రేషన్ ఖర్చులుకూడా చెల్లించుకొనవలెను. ప్రస్తుతము లుజారాలేనైన ఉన్నయెడల అది పూర్తి అయిన పిమ్మటనే ఏలం పాటదారు సదరు భూమిని స్వాధీనం చేసికొనవలెను.

అమ్మకమునకు సంబంధించిన యితర షరతులు వేలం కాలములో తెలుపబడును. భూములు మార్కెట్టు విలువ ననుసరించి, ధరావత్తు మొత్తమును హెచ్చించుటకు లేక తగ్గించుటకు సేలు ఆఫీసరు అధికారము కలిగియున్నారు.

భూముల వివరములు

| వ. నెం. | గ్రామం పేరు | సర్వే నెంబరు | వేలం తేదీ | విస్తీర్ణం ఎ॥సెం॥ |
|---|---|---|---|---|
| 1. | కొత్తకోట గ్రామం, మదనపల్లి తాలూకా, చిత్తూరు జిల్లా. | 390 | 17-9-68 | 12-34 |

తిరుపతి,
తేది: 2-9-68.

(సం) బి. రామచంద్రన్,
ఫార్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆయిల్ ఇంజను అమ్మకము

BATES కంపెనీ TYPE / MSD-COLD-START B H.P. 45/50 గల ఆయిల్ ఇంజను అమ్మకమునకు సిద్ధముగా వున్నది. వివరములకు:
వాసుదేవరై సుమిల్లు, సామ్నూరు Guntur Dt

పుస్తకములు

10వ తరగతి 1969 మార్చికి గవర్నమెంట్ మోడల్ పేపరు ననుసరించి స్వస్తిక్ పెన్సు పేపర్సు, ఇంగ్లీషు, తెలుగు, హిందీ, సోషల్, సైన్సు, కాంపోజిట్ & జనరల్ లెక్కలకు ప్రింట్‌చేయబడినవి. Each Rs 1.50. Rs 10/—M.O చేసిన Rs 12/—ఎలువ గల బుక్సు Regd post లో పంపబడును.
స్వస్తిక్ బుక్ డిపో, రాజమండ్రి.2

## ఏజంట్లు కావలెను

రు. 255 విలువగల 3 బ్యాండ్సు, ఆల్ వరల్డ్, పార్టబుల్ ESKO ట్రాన్సిస్టర్లకు ఏజెంట్లు కావలెను. పెట్ ఒకటికి రు. 85 కమిషన్. మలబారైన వాయిదా చెల్లింపుపై కాంపిల్ ట్రాన్సిస్టర్లు లభించును ఇంగ్లీషులో వ్రాయుండి : Mulk Raj Loomba (204) Urdu Bazar, Delhi-6.

RAILWAY SERVICE COMMISSION
CALCUTTA
Addendum to Employment Notice No. 2/68—69 published in this Newspaper on 1—9—68 (Sunday)

CATEGORY No. 8 : Eight SUB-INSPECTORS Gr. I (Male only) (Scheduled Caste ONE, Scheduled Tribe ONE) in Prosecution Branch. R. P. F. - Three candidates who can read, write and speak in Bengali, Two in Hindi, One in Marathi, One in Oriya and One in Telugu.
PROBATION:—Two years.
SCALE:— Rs. 205-280/-(As).
AGE:—Not exceeding 35years.
QUALIFICATIONS:—(i) Degree in Law and (ii) Two years' standing as a Pleader at Bar.
HIGHT:— 5 -6" (in case of Scheduled Caste/ScheduledTribes 5'-5", Hillmen and Tribal candidates 5'-3").
CHEST:— 32" Un-expanded (in case of Scheduled Caste/Scheduled Tribes 30" Un-expanded, 31" Expanded).
EYE SIGHT:—B-I (with out glasses)
NOTE:— Candidates selected will have to execute an agreement to serve the Railway for at least three years or in default to repay three months, pay and allowances.

# ఆసియాకు మరింత ఆర్థిక సహాయం

## అంతర్జాతీయ కార్మిక సంస్థకు శ్రీ జైశుక్‌లాల్ హాథీ విజ్ఞప్తి

టోక్యో, సెప్టెంబర్ 6 :—

ఆసియాకు మరింత ఆర్థిక సహాయాన్ని అందజేయవలసిందిగా భారత కార్మికశాఖామంత్రి శ్రీ జైశుక్‌లాల్ హాథీ నేడు అంతర్జాతీయ కార్మిక సంస్థకు విజ్ఞప్తి చేశారు.

ఆసియా దేశాలు ఎదుర్కొంటున్న పెద్ద సమస్యల దృష్ట్యా అంతర్జాతీయ కార్మిక సంస్థ అంద జేస్తున్న సహాయం నిజానికి చాలా తక్కువగా వున్నదని ఆయన అన్నారు. అంతర్జాతీయ కార్మిక సంస్థకు సంబంధించిన ఆరవ ఆసియా ప్రాంతీయ మహాసభ విస్తృత సమావేశంలో శ్రీ హాథీ నేడు ప్రసంగించారు.

వివిధ ప్రాంతాల వాటాలను పరిశీలించి చూస్తే అన్ని ప్రాంతాలకు కలిపి అంతర్జాతీయ సంస్థ చేసే వ్యయం మొత్తంలో 20 శాతం మాత్రమే ఆసియాకు సహాయంగా లభిస్తోందని ఆయన చెప్పారు. కాగా ఆసియా జనాభా ప్రపంచ జనాభాలో సగం వున్నదన్నారు.

నిధుల కేటాయింపులో సమాన వాటా పొందడంలో అభివృద్ధి చెందుతున్న యితర ప్రాంతాల అవసరాలు తనకు తెలుసునని, అయితే ఆసియాలోని పర్యవసాన దేశాల అవసరాలు కూడా అంతముఖ్యమైనవేనని ఆయన చెప్పారు.

అంతర్జాతీయ సంస్థ ఈ విషయాన్ని శ్రద్ధగా పరిశీలించగలదని తాను ఆశిస్తున్నానన్నారు. ఆసియా దేశాలలో కృషి చేయడంకోసం వనరులను సమీకరించడంలో వివిధ మార్గాలను మనము అంతర్జాతీయ సంస్థ కలిసి అన్వేషించవీలవుతుందని కూడా తాను భావిస్తున్నానన్నారు.

ఆసియా దేశాలలో పెక్కింటిలో వెనుకబడినతనం లక్షణాలు కనిపిస్తూనే వున్నాయని ఎక్కువ రేటులో జనాభా పెరుగుదల, తక్కువ జాతీయ ఆదాయం, నిరుద్యోగం, చాలీ చాలని ఉద్యోగం, వ్యవసాయరంగంలో తక్కువ ఉత్పాదన తక్కువ పొదుపు, తక్కువ మదుపు మొదలయినవి ఆర్థికాభివృద్ధి స్తంభించిపోవడానికి దారి తీస్తున్నాయన్నారు.

—:ని:—

# 23న మొరార్జీ లండన్ యాత్ర

## వాషింగ్టన్, న్యూయార్క్ కూడా సందర్శన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6—ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ కామన్వెల్త్ ఆర్థిక మంత్రుల మహాసభలో పాల్గొనడానికి సెప్టెంబరు 23 వ తేదీన లండన్ బయలుదేరి వెడుతున్నారు.

ఆ తర్వాత శ్రీ దేశాయ్ న్యూయార్క్, వాషింగ్టన్ సందర్శిస్తారు. న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఊ థాంట్ శ్రీ దేశాయ్‌కి విందు చేస్తారు. వాషింగ్టన్‌లో ఆయన ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి వార్షిక సమావేశంలో పాల్గొంటారు.

సెప్టెంబరు 23నుంచి లండన్‌లో నాలుగు రోజులపాటు జరిగే కామన్వెల్త్ ఆర్థిక మంత్రుల సమావేశంలో స్టెర్లింగ్ ప్రాంతంలో ఆర్థిక పరిణామాల సమీక్ష, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకు సమావేశంలో చర్చించ రాగల అంశాల పరిశీలన, జరుగుతుంది.

అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకు సమావేశం సెప్టెంబరు 30 వ తేదీన ప్రారంభమై అక్టోబరు 4 వరకు జరుగుతుంది. కాని శ్రీ దేశాయ్ సెప్టెంబరు 28 నాటికే వాషింగ్టన్ చేరుకుంటారు. ఆయన అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌ను, ఇతర నాయకులను కూడా కలుసుకొనవచ్చు. అమెరికా అధ్యక్ష పదవికి త్వరలో ఎన్నికజరగనున్నందున భారత్‌కు అమెరికా సహాయంపై చెప్పుకోతగ్గ చర్చలు జరగక పోవచ్చు.

ఢిల్లీలో జరిగిన రెండవ అంక్టాడ్‌లో ప్రముఖంగా ప్రస్తావితమైన ప్రాథమిక సరుకుధరల స్థిరత్వం గురించి వర్తమాన దేశాలు ఈ సభలో ప్రస్తావించవచ్చునని భావించబడుతున్నది.

ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ ఎ. జి. పాటిల్, ఆర్థిక శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ సి. ఎస్. స్వామినాథన్ సర్వశ్రీ దేశాయ్‌కి సహాయపడతారు.

అక్టోబరు 8వ శ్రీ మొరార్జీ స్వదేశానికి తిరిగి వస్తారు. (యు. ఎన్. ఐ.)

—:o:—

# ముఖ్యమంత్రితో ఆస్ట్రియా రాయబారి సమావేశం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 6 : భారత దేశంలోని ఆస్ట్రియా హైకమిషనర్ జస్టర్ ఆర్థర్ టాంగే యిరాక ఆనందనిలయంలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం చూశారు.

శ్రీ టాంగే మొన్న గవర్నర్ శ్రీ ఖుంటా ధాయ్ దేశాయ్, రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు లను కలుసుకున్నారు.

# హైద్రాబాద్ జిల్లాలో 401 చౌకదుకాణాలు

## ప్రజల సహాయానికి చర్యలు : జిల్లాకలెక్టర్ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 6 : హైదరాబాద్‌జిల్లాలో దుర్భిక్షానికి గురి అయిన ప్రజలకు ఆహారధాన్యాలు సమకూర్చడానికిగాను, గ్రామ పంచాయితీకి ఒకటి చొప్పున 401 చౌక దుకాణాలు తెరువబడ్డాయి.

గ్రామ స్థాయిలో ఆహారధాన్యాలను అమ్మవలసిన ధరలు వారికి తెలియజేయడం జరిగింది. ధరల్లో మార్పేదైనా ఉంటే అది తెలియజేయడం జరుగుతుంది.

గ్రామస్థాయిలో ఈ చౌక దుకాణాలను సమర్థంగా, సజావుగా నడిపే బాధ్యత గ్రామాధికారికి, సర్పంచ్‌కి అప్పగించబడింది. నిస్తరణ సిబ్బంది, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్, బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారులు, తహసిల్దారు వాటిని తనిఖీ చేస్తూ ఉంటారు.

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ శ్రావణ కుమార్ ఈ చర్యలను విలేఖరులకు తెలియజేశారు.

మంచినీటి విషయంలో కొరత ఉన్నచోట్ల గ్రామ పంచాయితీలు తమ నిధులతో బావులను లోతు చేయించడానికి అనుమతించడం జరిగిందని కలెక్టర్ చెప్పారు. నిధులు అందుబాటులో లేకపోతే గ్రామపంచాయితీలకు నిధులు సమకూర్చడానికి చర్య గైకొనబడింది.

వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించడానికి గాను రోడ్డు నిర్మాణాలు, చిన్నతరహా నీటి పథకాలు మంజూరైనాయి. కొన్ని బ్లాకులలో ఈ పనులు తుదిదశకే ప్రారంభమైనాయి.

పశుగ్రాసం విషయం ప్రస్తావిస్తూ, రిజర్వు అడవులలో పశువులను మేపుకొనడానికి రైతులకు అనుమతి ఇవ్వబడిందని కలెక్టర్ శ్రీ శ్రావణకుమార్ చెప్పారు. సమీప జిల్లా నుంచి కొంత పశుగ్రాసం కొనడానికికూడా చర్య గైకొనబడుతున్నదన్నారు.

నిఘా విభాగానికి ఉత్తర్వులు

జంటనగరాలలోని కార్డులుగల వారికి రేషన్లు సప్లయి చేయడానికి అశక్తత ప్రకటించిన రేషన్ దుకాణంపై దాడి జరిపి, దుకాణదారుని అరెస్టు చేయవలసిందని ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ నిఘా విభాగానికి గట్టి ఉత్తర్వులు ఇచ్చింది.

రేషన్ దుకాణాలన్నింటికీ క్రమబద్ధంగా కోటాలు కేటాయించడం ప్రభుత్వం ప్రారంభించింది. అందువల్ల 'సరుకు లేదు' అని చెప్పే సమస్యేలేదు.

జంటనగరాలలోని ప్రజలు తమ రేషన్ దుకాణాలనుంచి రేషన్లు అభించకపోతే నిఘా విభాగానికి (ఫోను నెంబరు : 36737)కి ఫిర్యాదు చేయవచ్చు.

# హాజీపూర్ నగర్ సమితి గ్రామాలకు సాగు నీరు

## మంత్రి విజయభాస్కరరెడ్డి వివరణ

హాజీపూర్‌నగర్, సెప్టెంబర్ 6 : హాజీపూర్ నగర్ సమితి ఆయకట్టు గ్రామాలలోని చెరువులకు, కుంటలకు సాగర్ నీరు నిల్వలు చేయడానికి మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి ఉత్తర్వులు చేశారు. నేరేడుచర్ల గ్రామంలో జరిగిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు.

సమితి అధ్యక్షులు శ్రీ ఆర్. నిత్యానాథం, శాసనసభ్యులు శ్రీ ఎ. వామదేవరావు, శాసన మండలిసభ్యులు శ్రీ జి. రామిరెడ్డి, కోదాడ సమితి అధ్యక్షులు శ్రీ కె. బిలేందర్‌రెడ్డి, బి. డి. ఒ. మరియు వేరాది ప్రజలు మంత్రికి స్వాగతం చెప్పారు.

హాజీపూర్ నగర్ సమితి అధ్యక్షులు శ్రీ ఆర్. నిత్యానాథం స్వాగతప్రసంగం సమర్పిస్తూ వర్షాభావంవలన ఎండిపోయిన చెరువులు కుంటలకు సాగరు నీటిని సరఫరా చేయుట, బల్లా సరిహద్దు, సమితి రోడ్డును ఆయకట్టు రోడ్డుగా చేసి అభివృద్ధి పరుస్తూ వ్యయసుమ తగ్గించవచ్చునని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

నల్లగొండ జిల్లా కలెక్టరు శ్రీ యం. చంద్రమౌళిరెడ్డి నాగార్జున సాగర్ కుడి కాలువ ఇంజనీరు, బాయింటు రిజిస్ట్రార్, వ్యవసాయ ఇంజనీరు, మూసారిలెండింగ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఆర్. డి. ఒ. మరియు రెవెన్యూ అధికారులు సమావేశములకు హాజరైనారు.

అనావృష్టి కారణంగా హాజీపూర్ నగర్ సమితిలో చెరువు గ్రామాలలో నెట్టుకొస్తారని దెబ్బతిన్నది. పర్యవసానంగా సాగర్ నీరు నిల్వ చేయటానికి ప్రధానంగా బుణాలు మంజూరు మరియు పంటకాలువలు త్రవ్వడంద్వారా సాగరు నీటిని పూర్తిగా వినియోగించుకునే స్థితిలో రైతులు లేరు. కాబట్టి ఎకరాకు సగటున రు. 600 భూమి బాగుసేతకై బుణాలు మంజూరు చేస్తూ పంటకాలువలు త్రవ్వించి, ఎండిపోయిన చెరువులకు సాగరు నీటిని నింపుతూ, బుల్‌డోజర్లు, ట్రాక్టర్లను ఎక్కువగా సరఫరా చేయవలసిందని శాసన సభ్యులు శ్రీ ఎ. వామదేవరావు మంత్రికి విజ్ఞప్తి చేశారు. సెక్కుమంది సమితి సభ్యులు సమర్పించారు.

స్వయంగా ప్రజలను కలసి వారు ఎదుర్కొనే యిబ్బందులను నివారించు నిమిత్తం గత రెండు రోజులనుండి జిల్లా కలెక్టరు శ్రీ యం. చంద్రమౌళిరెడ్డి, డి.ఇ ఇంజనీరు, తాయింటు రిజిస్ట్రారులతో సర్వటన చేస్తున్నాను అని మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి అన్నారు.

రోడ్డు కాలువల త్రవ్వకములో యిబ్బందులున్న సత్వరమే పరిష్కరించుటకు మరియు ఒక మాసంలో అప్పులు దరఖాస్తుదారులకు బుణాలు మంజూరుచేయుటకు సంబంధించిన అధికారులకు మంత్రి ఆదేశాలిచ్చారు. రాబోయే ఆయకట్టు అభివృద్ధికి సహకారసంఘాలను మాత్రంలో బుణాలు మంజూరు చేయుటకు కూడా ప్రకటించారు.

రాష్ట్రంలో 104 బుల్‌డోజర్లు పనిచేస్తుండగా 85 బుల్‌డోజర్లు ఇప్పటివరకు 50 వేల ఎకరాల భూమిని సాగుచేశాయి. 1000 బుల్‌డోజర్లు కావలసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలో కలదని, రైతులు పూర్తిగా వాటిపై ఆధారపడక తుమ్మచెట్టు కలిగిన భూములను స్వయంగా బాగుచేసుకుని పరిచయం నీటిని సద్వినియోగపరచుకోవలసిందిగా మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మొదటి సంవత్సరంలోనే పరిచయం సాగర్ నీటిలో 90 శాతం ఉపయోగించుకున్నట్లు రైతులకు దక్కినది. ప్రతిష్ఠాత్మకమైన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కృషిని కేంద్రీకరించి, రాష్ట్రంలో మన్ను దేశాన్ని సమృద్ధిగా వ్యవసాయం కావడవలసిన సరుతర బాధ్యత రైతులదే కలదని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# "వాషింగ్టన్ వెళ్ళే ఉద్దేశంలేదు"

## ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6: వాషింగ్టన్ వెళ్ళే ఉద్దేశ్యం తనకు లేదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ విదేశీ విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు. తాను వాషింగ్టన్ వెళ్లగలన్న వార్తను తాను కూడా పత్రికలోనే చూశానని ఆమె అన్నారు. తాను న్యూయార్క్‌లో ఒక రోజుపాటు ఆగుతానని, వీలయినంత త్వరలో వెనక్కురావడానికి తాను ప్రయత్నిస్తున్నానని ఆమె చెప్పారు.

అవసరం వస్తే వాషింగ్టన్ వెళ్లగలరా అని అడుగ్గా, వాషింగ్టన్ వెళ్లడం చాలా కష్టం కాగలదని, యాత్రను పొడిగించే ఉద్దేశం లేదని ఆమె అన్నారు. లాటిన్ అమెరికా, ప్రపంచంలో చాలాముఖ్యమైన సన్నివేశమని, అక్కడి ప్రజలను గురించి మనకు చాలా తక్కువ తెలుసునని ఆమె అన్నారు.

అక్కడి ప్రజల గురించి తెలుసుకొని, మన గురించి వారికి ఏదో ఒకటి చెప్పడమేతన యాత్ర ఉద్దేశమని ఆమె అన్నారు.

వచ్చే జనవరిలో లండన్‌లో జరిగే కామన్వెల్త్ ప్రధానుల సమావేశానికి బహుశా తాను హాజరు కావచ్చునని శ్రీమతి గాంధి చెప్పారు. ఖచ్చితంగా ఇప్పుడే చెప్పలేనన్నారు.

# మాజీ ఎం. పి ల అద్దె బకాయిలు

## వసూలుకు చట్టరీత్యా చర్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6 : అద్దె బకాయిల వసూలుకు గాను 11 మంది మాజీ పార్లమెంటు సభ్యులపై చట్టరీత్యా చర్య గైకొనబడుతున్నది.

227 మంది మాజీ పార్లమెంటు సభ్యులు ఢిల్లీ జూన్ ఆఖరు నాటికి 1.44 లక్షల రూపాయలు బకాయిపడ్డారు. ఇదుగురు మాజీమంత్రులనుంచి 5600 రూపాయలు రావలసివున్నది. ఇందులో 1949 నుంచి బకాయిపున్న వ్యక్తులు కూడా వున్నారు.

మాజీ పార్లమెంటు సభ్యునివద్ద నుంచి బకాయి వసూలు సాధ్యం కాకపోతే, చెల్లింపు జరుపవలసిందిగా ఆయననుగాని, వారసులను గాని కోరడం జరుగుతోంది. ఒక మాజీ పార్లమెంటు సభ్యుడు శాసన సభ్యుడైతే, ఆయన్ను వేతనం నుంచి ఆయన అనుమతితో బకాయి వసూలు చేయవలసిందిగా శాసనసభ సచివాలయాన్ని కోరారు. ఈ ప్రయత్నం విఫలమైతే ఆయా వ్యక్తులపింద చట్టరీత్యా చర్య గైకొనడం జరుగుతుంది. (యు.ఎన్.ఐ.)

# ఉస్మానియా స్వర్ణోత్సవాలు

## హైదరాబాదు జి. పి. ఓ. లో ప్రత్యేక ముద్ర

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6 : 1968 సెప్టెంబరు అక్టోబరు మాసాలలో జరుగనున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని, సెప్టెంబరు 15వ తేదీనుంచి అక్టోబరు 14వ తేదీవరకు హైదరాబాద్ జి.పి.ఒ., జమ.ఐ.ఒ. ఉస్మానియా పోస్టాఫీసులకు వచ్చే పోస్టల్ వస్తువులపైన, వెళ్లే వస్తువులపైన నినాదంలో కూడిన పోస్టు ముద్ర వేస్తారని నేడు ఇక్కడ ప్రకటించబడింది.

# ఎలక్ట్రిక్ షాక్ కాదని అనుమానం కలిగిన ఎఫ్.ఐ.ఆర్. మార్చలేదు

## బెండపూడి హత్యకేసు దర్యాప్తు చేసిన సబ్ ఇన్‌స్పెక్టర్ కొండరాజు సాక్ష్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

రాజమండ్రి, సెప్టెంబరు 6 : శవపంచాయతీ జరిగేప్పుడు తనకు, ఎలెక్ట్రికల్ ఇంజనీరుకు, పంచాయతీదార్లకు అప్పారావు మరణం ఎలెక్ట్రిక్‌షాక్‌వల్ల కాదని అనుమానం కలిగినా తనకు మొట్టమొదట అందిన వర్తమానం ప్రకారం ఎలెక్ట్రిక్‌షాక్‌వల్లనే మరణం సంభవించిందని తయూరు చేసిన ఎస్. ఐ. ఆర్.ను మార్చలేదని, శుక్రవారం 15వ రోజున ఇక్కడ బెండపూడి హత్యకేసు విచారణలో విచారింపబడ్డ అన్నవరం సబ్‌ఇన్స్‌పెక్టర్ శ్రీ ఎ. కొండరాజు తన సాక్ష్యంలో చెప్పారు.

ఈ కేసును మొదట తాము దర్యాప్తు చేశామని, పై అధికారుల ఆదేశం ప్రకారం మార్చి 29 న సి. ఐ. డి. వారు ఆకేసు డైరీ రీసుకొని దర్యాప్తుకుప్రారంభించారని చెప్పారు.

1968 మార్చి 22 తేదీరాత్రి పల్లం సూర్యారావు, మరికొందరు తనను తన ఇంటి వద్ద నిద్రపోతుండగా లేపి, బెండపూడిలో మంగాయమ్మ ఇంట్లో అప్పారావు ఎలెక్ట్రిక్ షాక్‌వల్ల చనిపోయాడని మంగాయమ్మ చెప్పుచున్నదని అతను చెప్పినట్లు తన సాక్ష్యంలో చెప్పారు. ఆ ప్రకారం రిపోర్టు వ్రాసి ఇమ్మని సూర్యారావును చెప్పి, ఆ రిపోర్టుతీసుకొని, ఆ రాత్రే మంగాయమ్మ ఇంటికి వెళ్లానని, అక్కడ 1వ ముద్దాయి మంగాయమ్మ, 3వ ముద్దాయి చిట్టెమ్మ, చాడాది బుల్లెమ్మ (అప్పారావు వంటమనిషి) ఉన్నారని చెప్పాడు.

రెండు ఇళ్లకుమధ్యవున్న సిమ్మెంటు బెంచీలపద్దలో అప్పారావు శవం ఉందని, రొమ్ముమీద ఎలెక్ట్రిక్ రీగులేటు ఉందని, పైరుకొనలు ముక్కురంధ్రాలలో ఉన్నాయని, ముక్కునుండి నల్లటి రక్తపునీరు కారుతుందని సాక్ష్యం చెప్పారు.

ఆరోజు అర్ధరాత్రి బుల్లెమ్మ (6 వ ముద్దాయి) తన ఇద్దరు కుమార్తెలను, అల్లుడిని, అల్లుడి స్నేహితుడు ఒకనితో కూడా బెండపూడి మంగాయమ్మ ఇంటికి వచ్చారని, తెల్లవారుజామున 4 గంటలకు బుల్లెమ్మ అప్పారావు ఇంటికి తన ఇద్దరు కుమార్తెలతో వెళ్లిందని చెప్పారు.

మరుత్యాదరాజు మర్నాటి ఉదయం 10 గంటలకు కాకినాడనైపునుంచి బస్సులో వచ్చాడనికూడా ఆయనతనసాక్ష్యంలోచెప్పారు.

మంగాయమ్మ ఇంటివద్దనే తాను సాక్ష్యం విచారించానికూడా చెప్పారు. ముద్దాయిలుగాని, ఇతర సాక్షులుగాని చెప్పింది మాత్రమే తాము రికార్డు చేశామని, తానేమీ ప్రశ్నలడిగి సమాధానం తీసుకోలేదని చెప్పాడు. శవాన్ని శవంవున్న ప్రాంతాన్ని పాటో తీయించాలని తనకు తట్టలేదని తెలియజేశారు.

ప్రాసిక్యూటర్, ముద్దాయిల న్యాయవాదులు అడిగిన "అది నోట్ చేశావా, ఈ విషయం విచారించావా" మొదలైన అనేక ప్రశ్నలకు "లేదు" అని సమాధానం చెప్పాడు.

అప్పారావును తాను అనేక పర్యాయాలు చూశానని, అయితే అప్పారావు శరీరంమీద వున్న గుడ్డలలో, లుంగీ పైచంచతో తాను అప్పారావును ఎప్పుడూ చూడలేదని చెప్పాడు.

మంగాయమ్మ, ముత్యాలరాజు చాలా పలుకుబడి కలవారిని, మంత్రులు మొదలైన వి. ఐ. పీలు వచ్చినప్పుడు తాను అనేక పర్యాయాలు ఆఫీషియల్ డ్యూటీలో మంగాయమ్మ ఇంటికి వెళ్లానని, తన సాక్ష్యంలో చెప్పారు.

అమలాపురం, సెప్టెంబర్ 6 : ఆంధ్రోద్యమ చరిత్ర సంఘం కార్యాలయాన్ని విద్యామంత్రి శ్రీ పి.వి. నరసింహారావు సందర్శించారు. శ్రీ జి.వి. సుబ్బారావు స్వాగతం చెప్పారు. సంఘం తరఫున జరుగుతున్న పనిని వివరించారు. (స్వ.ని.)

# ఉపరాష్ట్రపతి కొట్టక్కాల్ రాక

## ఆర్యవైద్యశాలలో చికిత్సనిమిత్తం

కొట్టక్కాల్ (కాలికట్‌జిల్లా) సెప్టెంబరు 6 : ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఆర్యవైద్యశాలలో చికిత్స నిమిత్తం నేటి ఉదయం యిక్కడకు వచ్చారు.

శ్రీ గిరి వెంట ఆయన భార్య శ్రీమతి వ

# ఆకాశవాణి

తెనుగులో వార్తలు: ఉ 7_00 మ. 1_50, సా.7_00.ఆంగ్లంలో వార్తలు: ఉ.6_40, 8_00 మ.1.30,సా.6_00, రా.8_00

**ఆదివారం, సెప్టెంబరు 8**

**హైదరాబాద్_ఎ**

(405.4 మీటర్లు)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 7.15 సంగీత శిక్షణ 7.30 అమర వాణి 7.45 స్తుతిమాల 7.55 సూక్తిముక్తావళి 8.30 గాత్రం.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగవల్లి 1.40 చిత్రసీమ 2.15 కాలమోదం 3.00 నాటిక.

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 7.15 తెలుగు బాట 8.15 ఈ మానవు పాట 8.20 మరల వాణి 8.30 మీరు కోరిన పాటలు 9.15 ఢిల్లీ నుండి రిలే 9.45 పయోనీర్ 10.40 జనగణమన.

**హైదరాబాద్_బి**

కడప (333.3 మీటర్లు)
విశాఖపట్నం (322.6 మీటర్లు)

సా. 5.55 నుండి రా. 10.40 వరకు

మ. 1.00 చిత్రపటే 2.20 సంగీత్.

రా. 7.30 పద్యం 8.00 పాశ్చాత్య సంగీతం 9.00 చిత్రపటే 10.00 జనగణమన.

**విజయవాడ**

(357.1 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని6.45సూక్తిముక్తావళి 7.15 సంగీత శిక్షణ 7.30అమరవాణి 7.45 హిందీపాటలు 8.30 బొమ్మరిల్లు.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగవల్లి 1.40 చిత్రసీమ 2.15 కాలమోదం 3.00 నాటిక.

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 7.15 తెలుగు బాట 8.15 ఈ మానవు పాట 8.20 మరల వాణి 8.30 మీరు కోరిన పాటలు 9.15 ఢిల్లీ నుండి రిలే 9.45 పయోనీర్ 10.40 జనగణమన.

**మద్రాసు_ఎ**

(416.7 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.50 గీటు వాద్యం 7.30 చిత్రగానం 8.00 పెల్లిసై 8.15 వి. రామచంద్రన్ 9.30 సంగీతోపన్యాసం 10.30 పదురగీతం.

మ. 12.00 గాత్రం 12.30 సూర్యకాంతి 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగానం 2.10 పిల్లలకు 3.00 మీరు కోరిన పాటలు

సా 3.30 టీచరమ్మా 4.30 గాత్రం 5.30 జానపద గేయాలు 5.45 క్లారినెట్ 6.30 వీణ, వయోలిన్ 6.45 చిత్రగానం 8.30 రూపకము 10.15 వాద్య సంగీతం 10.30 వీణ 11.00 జనగణమన.

# విశాఖకు గోదావరి నీటి సరఫరా

## —కె.ఎల్.రావు సూచన

విశాఖపట్నం, సెప్టెంబరు 6 : విశాఖలో అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక అవసరాల దృష్ట్యా 120 మైళ్ళ దూరంలోగల గోదావరినదినుండి నీటిని 5 మీటర్ల వ్యాసం వుండగల పైప్‌లైన్‌ద్వారా విశాఖకు సరఫరా చేయాలని తాము గట్టిగా అభిప్రాయపడుతున్నట్లు కేంద్ర నీటిపారుదల విద్యుత్ శాఖామంత్రి డా. కె. ఎల్. రావు నిన్నఇచ్చట పేర్కొన్నారు.

రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసిన మెహ్రిగెడ్డ పథకం గురించి ఆయనకు చెప్పగా, విశాఖపట్నానికి నీరు సరఫరా చేయటానికి యీ పథకం ఉపయుక్తం కాదని డా. రావు అన్నారు.

విశాఖజిల్లాలో చిన్నచిన్న పథకాలవల్ల ప్రయోజనం వుండదనిగూడా ఆయనఅన్నారు. (స్వ. వి)

# అంధ్రలో వర్షాలవల్ల పరిస్థితిలో మెరుగు

## ప్రధానమంత్రి హర్షం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 : దేశంలో మొత్తంమీద ఆర్థిక పరిస్థితి గురించి, ఆర్థిక విధానాల అమలును గురించి అఖిల భారత కాంగ్రెసు గోవా సమావేశం పరిశీలించగలదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్నటిరోజున ఆశాభావం వ్యక్తంచేశారు.పరిస్థితి ఇప్పుడు కొంత మెరుగుపడినప్పటికి దేశం ఇంకా ఆర్థికంగా క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నదని ఆమె అన్నారు.

సెప్టెంబర్‌లో సకాలంలో వర్షాలు పడడంలో ఆంధ్రప్రదేశ్‌లో దుర్భిక్ష పరిస్థితి కొంత తక్కబడినట్టు తాను ఆ రాష్ట్ర పర్యటనకు కార్యక్రమాన్ని రూపొందించుకొంటున్న సమయంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తనకు తెలియజేశారని, ఇది తనకు హర్షం కలిగించిందని ఆమె అన్నారు.

విదేశీ పత్రికా విలేకరుల సంఘం తన గౌరవార్థం ఏర్పాటు చేసిన సభలో శ్రీమతి గాంధి ప్రసంగించారు.

మద్యనిషేధం విధానాన్ని గురించి శ్రీమతి గాంధి ప్రస్తావిస్తూ మద్యనిషేధానికి ఎవరూ వ్యతిరేకులు కారని, కాని దానిని ఎలా అమలు జరపాలన్నది సమస్య అని అన్నారు. కొన్ని రాష్ట్రాలు మద్యనిషేధ శాసనాలను నడలించినవని, దానివల్ల మద్యపానం పెరుగుతుందని భావించనక్కరలేదని ఆమె అన్నారు. అర్థికంగాను, ఆరోగ్య దృష్ట్యాను మద్యపానం చేయజాలని ప్రజలు మద్యపానానికి పూనుకొనకుండా ఉండడం ముఖ్యమని అన్నారు.

లోయధాన్యాల దిగుమతులను గురించి ఆమె ప్రస్తావిస్తూ,అవాంతర నిల్వల సేకరణకు ప్రధానంగా ఉద్దేశింపబడినవని, 1971—72 నాటికి దేశం ఆహారరంగంలో స్వయంసమృద్ధిని సాధించాలన్నది లక్ష్యంగా నిర్ణయింపబడిందని అంతకంటే ముందే స్వయంసమృద్ధి సాధించ గలిగితే, మరీ మంచిదని అన్నారు.

బుబుడాలపై మారిటోరియంను భారత్ కోరుతుందా లని ప్రశ్నించగా, సమయం వచ్చినప్పుడు ఈ విషయం పరిశీలింపబడ గలదన్నారు.

# దక్షిణ కొరియా ఆర్థిక బృందం

## న్యూఢిల్లీలో ఉపప్రధాని వాణిజ్యమంత్రులతో చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 : శ్రీ టూవిన్ పయుక్ నాయకత్వానగల దక్షిణ కొరియా ఆర్థిక ప్రతినిధివర్గం నిన్న ఉప ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్‌లోను, వాణిజ్యమంత్రి శ్రీ దినేష్‌సింగ్‌లోను విడివిడిగా సమావేశాలు జరిపారు.

ఈ ప్రతినిధివర్గం ఆర్థిక సహకారం పటిష్టతకుగల అవకాశాలను గురించి శ్రీ దేశాయ్‌తో చర్చించింది.

అక్టోబర్ 3వ వారంలో సీయోల్‌లో జరిగే కొలంబో ప్రణాళిక సంప్రదింపుల సంఘం సమావేశం అజెండాను గురించి, దీనికి భారత్ పటిష్టమైన ప్రతినిధివర్గాన్ని పంపే అవశ్యకతను గురించికూడా చర్చించారు. ఈ సమావేశంలో పాల్గొనే భారత ప్రతినిధివర్గానికి అర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ పంత్ నాయకత్వం వహించగలదని తెలుస్తోంది.

దక్షిణ కొరియా, భారత్‌ల మధ్య వాణిజ్య విస్తరణకు సంబంధించిన విషయాలపై దక్షిణ కొరియా ప్రతినిధివర్గం శ్రీ దినేష్ సింగ్‌తో చర్చలు జరిపింది. వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ కె.వి. లాల్‌కూడా పాల్గొన్నారు.

# ఈ ఏడాది కూడా 4 లక్షల టన్నుల బియ్యం దిగుమతి

## కేంద్ర ఆహారశాఖ పథకం కేంద్ర సిద్ధికి

## ఆంధ్ర నుండి బియ్యం సరఫరా కాలేని స్థితి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6 : ఆంధ్రప్రదేశ్‌లో మున్నెన్నడూ సంభవించనంత దుర్భిక్షమూ, మరికొన్ని రాష్ట్రాలలో వరదల వలన కలిగిన నష్టమూ కారణంగా యీ సంవత్సరం సుమారు మూడున్నర లక్షల నుండి 4 లక్షల టన్నుల వరకు బియ్యాన్ని కేంద్ర ఆహారమంత్రిత్వశాఖ దిగుమతి చేసుకొనవలసినట్లు తెలుస్తున్నది.

ఈ దిగుమతుల వలన 45 కోట్ల రూపాయల విదేశీమారకం ఖర్చుకాగలదని భావిస్తున్నారు.

కేంద్ర ధాన్యనిధికి హామీనం చేసిన 4 లక్షల టన్నుల బియ్యంతోనూ ఆంధ్రప్రదేశ్ యిప్పటికే 3.4 లక్షల టన్నుల బియ్యం సరఫరా చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో దుర్భిక్ష పరిస్థితివలన కేంద్రనిధికి యిక సరఫరా చేయటం అసాధ్యమని భావిస్తున్నారు. వచ్చే సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌నుండి యితర రాష్ట్రాలకు బియ్యం ఎగుమతులు నిలుపవలసి వస్తుందని నిశ్చితంగా భావిస్తున్నారు.

అనుకోకుండా ఎదురొస్కోవలసి వచ్చిన యీ పరిస్థితిదృష్ట్యా ఎక్కువ దిగుబడినిచ్చే రకాల పంటలకు ప్రాధాన్యత యివ్వాలని కేంద్రం భావిస్తున్నది. గత సంవత్సరం 4.4 లక్షల ఎకరాలలో ఎక్కువ దిగుబడినిచ్చే రకాల పంటలు వేయగా, యీ సంవత్సరం యీరకం పంటలను 85 లక్షల ఎకరాలలో వేయాలని నిర్ణయించారు.

మామూలుగా బర్మా, థాయ్‌లాండ్, కంబోడియా, ఈజిప్ట్, స్పెయిన్, నెదర్లాండ్ దేశాల నుండి భారతదేశం బియ్యం దిగుమతి చేసుకొంటున్నది. భారత్ దిగుమతి చేసుకునే ధాన్యంలో బియ్యం 10 శాతం వుంటుంది.

# "జ్యోతిష్కుని సంప్రదించండి"

## కేంద్రంలో మార్పులపై ప్రధాని వ్యాఖ్య

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6: కేంద్ర మంత్రివర్గంలో మార్పులపై ఒక ప్రశ్నకు జవాబివ్వడానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిరాకరించారు.

మంత్రివర్గంలో ఏర్పడిన ఖాళీలు ఎప్పుడు భర్తీ చేయబడతాయో సూచించగలరా అని ఒక విలేఖరి ఆమెను ప్రశ్నించారు.

ఈ సమస్యను గురించి ఎవరైనా జ్యోతిష్కునితో సంప్రతించడం మంచిదని ఆమె జవాబిచ్చారు. (యు. ఎన్. ఐ)

# వాషింగ్టన్ పర్యటన ఆలోచన లేదు

## ప్రధాని ఇందిరాగాంధి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 : తన లాటిన్ అమెరికా పర్యటన సందర్భంలో వాషింగ్టన్ కూడా సందర్శించమన్నట్లు, వచ్చిన వార్తలను ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఖండించారు.

విదేశీ పత్రికా విలేకరుల సంఘం తన గౌరవార్థం ఏర్పాటు చేసిన సభలో ప్రశ్నలకు ఆమె సమాధానమిస్తూ, తన వాషింగ్టన్ పర్యటన అవకాశాలను గురించి పత్రికలతో వార్తలను తాను మొదట చూశానని, కాని తాను వాషింగ్టన్ వెళ్లాలని రుంపెట్టలేదని,న్యూయార్క్‌లో కొంచెంసేపు మాత్రమే, విహారం మాత్రం చేయడం అగుపడిందని ఆమె తెలిపారు.

భారత—సోవియట్ ద్వైపాక్షిక చర్చల అనంతరం లాటిన్ అమెరికాకు వెడుతూ వాషింగ్టన్ వెళ్లరాదని తీసుకున్న నిర్ణయం వల్ల అపోహలు ఏర్పడతాయా ? అని ప్రశ్నించగా, నిర్దిష్టసమస్యలపై జరిగే భారత్—సోవియట్ చర్చలను తన పర్యటనలో ముడిపెట్టడం పొరపాటన్నారు. కావాలంటే జర్మనీలో భారత్—అమెరికాలమధ్య జరిగిన చర్చలతో ముడిపెట్టవచ్చునన్నారు.

వాషింగ్టన్ రావలసిందిగా ఆహ్వానంవస్తే అంగీకరిస్తారా ? అని ప్రశ్నించగా, ఇది చాలా కష్టమని, తాను న్యూయార్క్‌లో ఒకరోజు మాత్రమే వుంటానని, తనయాత్ర పొడిగించకొనాలని తాను అనుకోవడం లేదని ఆమె బదులు చెప్పారు.

## తుంగభద్ర నీటిమట్టం

తుంగభద్రడామ్, సెప్టెంబరు 6 :నిన్న ఉదయం 6 గంటలకు తుంగభద్రా రిజర్వాయర్‌లో నీటిమట్టం 1632.40 అడుగులు ఉన్నది.

# అస్సాం రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ

## —ప్రధాని ఇందిరాగాంధి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 : అస్సాం పునర్వ్యవస్థీకరణపై యిప్పుడున్న భిన్నాభిప్రాయాలు సద్యస్సైనందేమరకు తగ్గిపోయేటట్టుగా ఒక నిర్ణయాన్ని త్వరలోనే కేంద్రప్రభుత్వం భావిస్తున్నట్టు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న పేర్కొన్నారు.

ప్రత్యేక కొండరాష్ట్రం కావాలన్న తమకోర్కె ఆమోదింపబడకపోతే ప్రత్యక్ష చర్య కైకొనగలమంటూ, అఖిలపక్ష కొండనాయకుల మహాసభ చేసిన నిర్ణయంపై తమ అభిప్రాయం తెలుపవలసిందిగా విదేశీ విలేఖరులు అడుగగా ప్రభుత్వం చేసిన నిర్ణయంపై వారిచర్య ఆధారపడి వుంటుందో, లేక ఏమైనాసరే వారు ప్రత్యక్షచర్యకైకొంటారో తమకు తెలియదని శ్రీమతిగాంధి అన్నారు.

అస్సాం పునర్వ్యవస్థీకరణ ఒక విచారకర వృత్తాంతమని ప్రధాని వ్యాఖ్యానించారు. ఆర్థికంగానూ, యితరత్రాను ఒకరిపై ఒకరు ఆధారపడుతున్నవారు సహజీవనానికి అలవాటు పడటం ఎంతో అవసరం. అందుకనే యీ సమస్య పరిష్కారం కావటానికి యింతకాలం పట్టింది అని ప్రధాని అన్నారు.

నాగభూమి పరిస్థితిపై వచ్చిన ప్రశ్నలకు శ్రీమతిగాంధి సమాధానం చెబుతూ, అజ్ఞాత నాగాలకు చైనీయులు తోడ్పడుతున్నట్లుగా తాజావార్తలు ఏవీ అందలేదని అన్నారు.

నాగభూమిలోని దుర్భర పరిస్థితిని తెలుసుకొనటానికి తాము అక్కడికి వెళ్ళటానికి అనుమతి యిస్తారా అని లండన్ వార్తాపత్రిక విలేఖరి అడిగారు.

నాగభూమిలో పరిస్థితి సున్నితమైనది. రక్షణదృష్ట్యా ఆ ప్రాంతం ఎంతో ముఖ్యమైనది. అక్కడికి వెళ్ళినవారు అక్కడ ఏవిధంగా యిబ్బంది కలుగజేస్తూనేవుంటారు అని ప్రధాని అన్నారు.

విలేఖరి: జర్నలిస్టులు కూడానా ?

ప్రధాని : ఆ, జర్నలిస్టులుగూడా.

సెప్టెంబరు 19 న కేంద్ర ఉద్యోగులు చేయదలచిన సమ్మె జరగదనే ఆశాభావాన్ని ప్రధాని వ్యక్తం చేశారు. వారి సమస్యలను ప్రభుత్వం సానుభూతితో చూస్తున్నది. అయితే దేశప్రజలలో అత్యధికభాగం సంపాదించేదానికంటే వారి అర్జన హెచ్చుగానే వున్నది అని శ్రీమతిగాంధి అన్నారు.

వార్తాపత్రికల సమ్మె గురించి వేసిన ప్రశ్నలకు ప్రధాని సమాధానం చెబుతూ, యీ సమ్మె కొనసాగటం మంచిదికాదని అన్నారు. అది అంతంకావాలనే ప్రభుత్వం వాంఛిస్తున్నట్లు శ్రీమతిగాంధి అన్నారు.

షేక్‌అబ్దుల్లాపై వేసిన ప్రశ్నలకు శ్రీమతి గాంధి సమాధానం చెబుతూ, ఆయనతో చర్చలు జరపటానికి తాము ఎప్పుడూ సిద్ధంగానే వున్నామని అన్నారు.

షేక్ అబ్దుల్లాను నిర్బంధంలో వుంచటం వలన ఏర్పడిన పరిస్థితికి, విడుదల చేయటం వలన ఏర్పడిన పరిస్థితికీ పెద్దతేడా ఏదీ లేదని ప్రధాని అన్నారు.

గోవాలో జరగనున్న ఎ. ఐ. సి. సి. సమావేశం గురించి శ్రీమతిగాంధి ప్రస్తావించి ఆ సమావేశంలో మద్యనిషేధానికి అధిక ప్రాధాన్యం అర్పించగలదని పేర్కొన్నారు.

—:o:—

# మైసూరు కొత్త శాసన సభాపతి

## శ్రీ కొత్త వేల్ ఎన్నిక

బెంగుళూరు, సెప్టెంబర్ 6 : మైసూరు శాసన సభాపతిగా శ్రీ ఎస్.డి. కొత్తవేల్ (కాంగ్రెస్) నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శ్రీ వైకుంటబాలిగా మృతివల్ల సభాపతి స్థానానికి ఎన్నిక అవసరమైంది.

శ్రీ కొత్తవేల్ పేరును శ్రీ డి.ఎం. సిద్దయ్య ప్రతిపాదించగా, శ్రీ ఎ.ఆర్. బద్రీనారాయణ బలపర్చారు.

ఒక సహకార సంఘంపై అదుపునకు సంబంధించిన నోటిఫికేషన్ సమస్యపై అంతకుముందు ప్రతిపక్షాలు వాకౌట్ చేసిన దున ఎన్నిక సమయంలో ప్రతిపక్ష సభ్యులు సభలో లేరు.

—:o:—

# విజయవాడలో వేదపండితుల

## కంచికామకోటి పీఠాధిపతులచే ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబర్ 6 : అఖిల భారత సర్వశాఖ వేదసమ్మేళనం విజయవాడలో అక్టోబరు 1వ తేదీనుంచి 15వతేదీవరకు కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్య ఏర్పాటు చేశారు.

కృష్ణా పుష్కరాలుకూడా అప్పుడే జరుగుతాయి. దేశంలోని నలుమూలలనుంచి 400 మంది పండితులు రాగలరని భావిస్తున్నారు.

వేదాధ్యయనం, వేద పండితుల విషయమై అఖిలభారత స్థాయిలో పరిశీలన జరుపడానికి 1962 నుంచి శంకరాచార్య యత్నిస్తున్నట్లు పీఠం ప్రతినిధి పేర్కొన్నారు. ఢిల్లీ, మద్రాసు, తిరుపతిలలో లోగడ మూడు సమ్మేళనాలు జరిగాయి.

సాంప్రదాయ పద్ధతిలో వేద విద్యను ప్రసరింపచేసే కేంద్రాలు దేశంలో 128 ఉన్నాయని, 856 మంది విద్యార్థులు వేదాధ్యయనం చేస్తున్నారని అంచనా.

వేదశాఖల పఠనం, హోమం, చర్చలు మొదలయిన కార్యక్రమాలు ఉంటాయి.

ఇక్కడ చాతుర్మాస్య వ్రతం నలుపుతున్న శ్రీ శంకరాచార్య ఏడవ తేదీన విజయవాడకు బయలుదేరుతారు.


ROCKFORT
DALMIA
CEMENT

ఇప్పుడు
పెట్టిన తతిమర అవసరములు తేలుకుంటూ
సులభంగా దొరుకుతోంది

దాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్ మరియు పనిస్థలము: దాల్మియాపురము (మద్రాసురాష్ట్రం)
సేల్స్ బ్రాంచ్ ఏజెంట్లు: సిమెంట్ డిస్ట్రిబ్యూటర్స్ (ప్రైవేట్) లిమిటెడ్, దాల్మియాపురము (మద్రాసు స్టేట్)


## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

### ఎంప్లాయిమెంటు అండ్ ట్రెయినింగ్ డిపార్టుమెంటు, హైదరాబాద్-4.

### క్రాఫ్స్‌మన్ శిక్షణ పథకము

### పారిశ్రామిక శిక్షణ సంస్థలందు ప్రవేశములు

రాష్ట్ర మునందలి కొన్ని పారిశ్రామిక శిక్షణ సంస్థలందు క్రింది వృత్తులలో ఖాళీలు కొన్ని భర్తీ జేయుండా వున్నాయని తెలియజేయడమైనది.

1. ఫిట్టర్.
2. ఎలెక్ట్రీషియన్.
3. మెషీనిస్ట్ (కాంపోజిట్).
4. టర్నర్.
5. వైర్‌మెన్.
6. వెల్డర్ (గ్యాస్ & ఎలెక్ట్రిక్).
7. మోల్డర్.
8. షీట్‌మెటల్ వర్కర్.
9. కార్పెంటరీ.
10. బ్యాక్‌స్మిత్,

1 నుండి 5 వరకుగల వృత్తులకు రక్షణ కాలపరిమితి రెండు సంవత్సరములు, మిగిలిన వృత్తులకు శిక్షణ కాలపరిమితి ఒక యేడాది మాత్రమే.

ఈ కోర్సులందు చేరగోరు అభ్యర్థులు తమకు సమీపమందున్న ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్‌నుగాని లేక, ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజినిగాని సమీపించి తమ అర్హతలు, వయస్సు వగైరాలు విషయమైన సర్టిఫికేట్లతో జతపరిచి గీరడమైనది.

**అర్హతలు :**

2 వ నెంబరునందలి ఎలెక్ట్రీషియనుల వృత్తి తప్ప తదితర వృత్తులకు పదిహేడు సంవత్సరాలు నిండి పదకొండవ తరగతి పాసయి వుండవలెను. 2 వ నెంబరు ఎలెక్ట్రీషియనులకు, కనీస విద్యార్హత, మెట్రిక్యులేషన్‌నందు తత్సమానత లేక దానికి సమానార్హత. పై విధి వుండకపోతే అర్హులైన అభ్యర్థులకు స్టయిఫెండు మంజూరు చేయబడును.

**వయస్సు :**

అభ్యర్థులు, 15 వరకును 26 యేండ్ల వయస్సు మధ్యలో వుండవలెను. వయోపరిమితులు:—

(1) విద్యార్హత మరియు విద్యార్హత తర్వాత పనిచేసిన అనుభవం గల వారికి; 28 యేండ్ల వరకును, మాజీ సైనికులకు 45 యేండ్ల వరకును సడలింపుకలదు.

పారిశ్రామిక శిక్షణ సంస్థల ప్రిన్సిపాళ్ళు ప్రవేశములు మంజూరు చేయుటకు ఆఖరు తేది: 20 సెప్టెంబరు 1968.

(సం) వి. శ్రీనివాసాచారి, I.A.S.,
జాయింట్ డైరక్టర్ ఆఫ్ ఎంప్లాయిమెంటు అండ్ ట్రెయినింగ్

# ఎం. పి. శాసనసభ కాంగ్రెస్ నాయకత్వానికి పోటీతప్పనిస్థితి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6 : పార్టీ నాయకుని ఎన్నికకై సెప్టెంబరు 8 వ తేదీన జరుగనున్న మధ్యప్రదేశ్ శాసనసభా కాంగ్రెస్ పక్ష సమావేశంలో అప్పుసరిగా పోటీ జరిగే సూచనలు కనబడుతున్నాయి.

నాయకత్వసమస్యపై సెప్టెంబరు 8 వ తేదీన జరిగే సమావేశంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పాదిక్‌ఆలీ అభిప్రాయసేకరణ జరుపుతారు.

శ్రీ శ్యామచరన్‌శుక్లా స్థానంలో కొత్త నాయకుని ఎన్నుకొనటానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ, 74 మంది కాంగ్రెస్ శాసన సభ్యులు అధిష్ఠానవర్గానికి విజ్ఞప్తి చేశారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ రాజకీయాలలో ముఖ్యులైన శ్రీ డి. పి. మిశ్రా, శ్రీ శ్యామచరన్‌శుక్లాలు ఢిల్లీలో అధిష్ఠానవర్గంలో నిన్న చర్చలు పూర్తిచేశారు. తమ తమ వైఖరులను వారు విలేఖరులకు స్పష్టం చేశారు.

పార్టీ నాయకత్వానికి రాజా నరేశ్‌చంద్ర సింగ్ పోటీచేయకపోతే తాము పోటీచేస్తామని శ్రీ డి. పి. మిశ్రా ప్రకటించగా, అప్పుసరి అయితే తాము పోటీకి సిద్ధమేనని శ్రీ శ్యామచరన్‌శుక్లా అన్నారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ నాయకులిద్దరూ ఢిల్లీలో ప్రధానితోనూ, యితర అగ్రనాయకులతోనూ చర్చలు జరిపారు.

మధ్యప్రదేశ్ శాసనసభా సమావేశాలు ముగిసేవరకు నాయకత్వ సమస్యను వాయిదా వేయవలసిందిగా శ్రీ శ్యామచరన్‌శుక్లా, ప్రధాని, ఉపప్రధాని యితర అగ్రనాయకులకు విజ్ఞప్తి చేసినట్లు యు. ఎన్. ఐ. వార్తా సంస్థ పేర్కొంటున్నది.

రాజా నరేంద్రచంద్రసింగ్‌తోనూ,శుక్లాతోనూ శ్రీ డి. పి. మిశ్రా నిన్న విడివిడిగా చర్చలు జరిపారు.

పార్టీలో ఏకగ్రీవాభిప్రాయం లేకపోయినట్లయితే, పోటీకి నిలబడవలసిందిగా రాజా నరేశ్‌చంద్రసింగ్‌ను శ్రీ మిశ్రా కోరారు. పోటీనుండి ఉపసంహరించవలసిందిగా శ్రీ శుక్లాకు ఆయన సలహా చెప్పారు.

శ్రీ మిశ్రా సలహాను శ్రీ శుక్లా త్రోసివేస్తూ, సమావేశాన్ని వాయిదా వేయించే ప్రయత్నానికి తోడ్పడవలసిందిగా కోరారు.

జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరబోయే, ప్రధానినుండి వచ్చిన ఒక వార్తాహరుని సలహా మేరకు రైలులోంచి తమ సామానును శ్రీ డి. పి. మిశ్రా దింపించివేశారు.

నేడు భోపాల్‌కు బయలుదేరేముందు శ్రీ మిశ్రా, శ్రీ శుక్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పతో చర్చలు జరపగలరని భావిస్తున్నారు.

—:o:—

# కీలక ప్రాంతంపై దక్షిణ వియత్నాం దళాల దాడి

## సుమారు 500 మంది గెరిల్లాల వధ

సైగాన్, సెప్టెంబరు 6 : ఉత్తర విలుల్నాంనుండి గెరిల్లాలకు ఆయుధాలు అందుతున్నాయని చెప్పబడుతున్న నిర్జన ప్రాంతంపై దక్షిణ వియత్నాం ప్రభుత్వ దళాలు పెద్దవు దాడి జరిపి 500 మంది గెరిల్లాలను వధించటంగాని, గాయపర్చటంగాని చేసినట్లు ఇచ్చటకు నిన్న అందిన వార్తలవలన తెలుస్తున్నది.

కంబోడియా సరిహద్దు ప్రాంతంలో ఉన్న క్వాసాలాన్ నగరంపై దాడి జరుపటానికై రెండు బెటాలియన్ల గెరిల్లాలు సన్నద్ధమవుతున్నట్లు అందిన వార్తలను ఆధారం చేసుకుని వాయువ్య రోజా క్రితం సైనిక దళాలు ఈ దాడిని ప్రారంభించాయి. దాడి నిన్న ముగిసింది. 143 గెరిల్లాల శవాలు కనిపించినట్లు తెలుస్తున్నది. సుమారు 300 శవాలనుగాని, గాయపడినవారిని గాని వియత్కాంగ్‌లుతీసుకునివెళ్లినట్లు అచ్చట గ్రామస్థులు పేర్కొంటున్నారు.

# నూటిపై నూరుపాళ్లు

## పన్నులు వసూళ్లు

పాట్నా, సెప్టెంబర్ 6 : బంపర్‌పంటలు పండాలాలోనే పన్నులు వసూళ్లు గ్రామపంచాయితీ 1968—69వ సంవత్సరం పాలాలు పన్నులు వసూళ్లు నూటికి నూరుపాళ్లు వసూలు చేసింది. పీరంపల్లి పంచాయితీకూడా వసూలు చేసింది. సిటాపురం పాలాలోనే పన్నులు పంచాయితీకూడా వసూలు చేసింది.

# కేంద్ర ప్రభుత్వ వైఖరిపై అల్వారిస్ విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6 : ఉద్యోగులు శాంతియుతంగా తెలిపే నిరసన అనంతరం వారిని బాధలకు గురిచేస్తే కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ మండలి ప్రతీకారచర్య తీసుకోవగలదని ఈ మండలి కార్యదర్శి శ్రీ పీటర్ అల్వారిస్ నిన్న ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మండలి సమావేశానంతరం నిన్న ఒక ప్రకటనను ఆయన విడుదలచేస్తూ, సెప్టెంబర్ 19 వ దేశవ్యాపితంగా సమ్మె జరుపబడ్డ కేంద్రప్రభుత్వోద్యోగులపట్టిరించేందుకు దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ మొన్న చేసిన ప్రకటన "అవాంఛనీయమని" అన్నారు.

శ్రీ చవాన్ మొన్న చేసిన ప్రకటనను శ్రీ అల్వారిస్ ప్రస్తావిస్తూ, ఉద్యోగుల సంయుక్త కార్యాచరణమండలి తమ కోర్కెలపై చర్యకు సదా సిద్ధంగా వున్నదని ప్రకటించారు. అయితే శ్రీ చవాన్, ఆయన ప్రభుత్వం సమస్యను తప్పుత్రోవపట్టిస్తున్నారని, ఈ కోర్కెలపై సంప్రతింపులకు సిద్ధపడడం లేదని ఆయన అన్నారు.


ఎక్కువ నైపుణ్యము విజ్ఞానముతో కూడిన టివియస్ రిట్రెడింగ్‌వల్ల టైరుకు ఎక్కువ మైళ్లు, ఖర్చుపెట్టిన ప్రతి రూపాయికి ఎక్కువ టైరు మైళ్లూ



క్రొత్త టైరుమీద ఎల్లావేస్తారో అల్లాగే ట్రెడ్‌ను వేస్తాము



రిట్రెడ్ కావింపబడిన మీ టైరులో సూక్ష్మమైన నలుసులు ట్రెడ్‌ను పేరుచేయవచ్చు. టివియస్ అతి నైపుణ్యంగా వీటిని తీసివేస్తారు.



కేసింగ్ మీది దెబ్బలన్నీ రిపేరీ చేస్తారు. మేకులవల్ల కలిగిన చిల్లులు రాళ్లవల్ల కలిగిన కోతలు కుషన్ గమ్ పొరలతో నింపుతాము.

ట్రెడ్ లోపల ఒక చిన్న గాలిబుడగ దాబుటైరు పేలటానికి — కాలట్టి క్యూరింగు ముందు క్యామిల్ బ్యాక్‌ను వుపయోగించము. దాని దళసరి దెబ్బతీయకుండా ఎయిర్ కండిషన్డ్ గదులలో నిల్వచేస్తాము.

ఉత్తమ ఫలితాలకు, రిట్రెడింగుకు ఎన్నడు ఒక మాసం నిలవవున్న క్యామిల్‌బ్యాక్‌ను వుపయోగించము.

ఈ జాగ్రత్తలన్నిటివల్ల ప్రతి టివియస్ రిట్రెడ్ ఆదనంగా మైలేజీని ఇస్తుంది: మీ టైరు కేసింగ్ బాగా వుంటే మీ టైరును తిరిగి తిరిగి రిట్రెడ్ చేయించుకోవచ్చు.

మీ టైరులను శాస్త్రయుక్తంగా టివియస్ వారిచే రిట్రెడ్ యించుకోండి—భారతదేశంలో రిట్రెడ్ చేసే పెద్ద సంస్థ.

నిస్సందేహంగా నమ్మండి-టి.వి.యస్

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ TVS

ఫ్యాక్టరీలు : బెంగుళూరు-కోయంబత్తూరు-మదురై-పుదుక్కోట్టై-సికిందరాబాదు-తిరువళ్ళూరు-విజయవాడ
(టివియస్ వారి అంగవస్త్ర)

## పంచాంగం

శ్రీ కీలకనామ సం. భాద్రపద బ. పాడ్యమి: 1968 సం. సెప్టెంబరు 7 శనివారం సా: పాడ్యమి: రా. 3.19. పూ.భా: రా 2.18, వర్జ్యం ప. 8.26 మొదలు 10.4 వరకు.

1968 సం. సెప్టెంబరు 8, ఆదివారం ఆదిః విదియ: రా. 3.39, ఉ. భా: రా. 3.14, వర్జ్యం: ప. 12.17 మొదలు 1.56 వరకు.

# ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
దరవర యప్రియము తన మనవలునకగుదా
పొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్.
(మహాభారతము.)

శ్రీ కీలకనామ సం. భాద్రపద బ. పాడ్యమి శనివారం

# చెకోస్లావాకియా-భారత్ వైఖరి

—:o:—

చెకోస్లావాకియా ఉదంతం విషయంలో భారత ప్రభుత్వం అనుసరించిన వైఖరిని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ పత్రికా విలేఖర్లతో గోష్ఠిలో సమర్థించారు. ఆ వైఖరిని ఆ తర్వాత జరిగిన సంఘటనలు, పరిణామాలు గూడా సమర్థించేవిగా రూపుకట్టాయన్న అర్థం కూడా ఆమె చెప్పిన మాటల్లో ప్రతీయమానం అవుతున్నది. ఈ సందర్భంలో కొన్ని ప్రతిపక్షాల ప్రస్తావన, కాంగ్రెసుకు ఏకీ భావం లేకపోయిన ప్రస్తావన గూడా వచ్చింది. ఈ విషయం అందరికీ తెలిసిందే. భారత ప్రభుత్వం చెకోస్లావాకియా ఉదంతంలో వ్యవహరించిన పద్ధతికి నిరసనగా ఒక మంత్రి కూడా రాజీనామా చేశారు. కాంగ్రెసు పార్టీ వారిలో ఎంతమందికి ఆ విధానం నచ్చిందో చెప్పలేము. ప్రధానమంత్రే స్వయంగా అచ్చట ఏకాభిప్రాయం లేదన్న విషయాన్ని ఆమోదిస్తూ ఉన్నారు. అటువంటి పరిస్థితులో కొన్ని ప్రతిపక్షాలకు, ఈ వ్యవహారం సందర్భంగా విమర్శించి మాడటంలో ఔచిత్యం గాని, అర్థం గాని కనిపించదు.

చెకోస్లావాకియాపై రష్యా మొదలైన రాజ్యాలు జరిపిన దండయాత్రను సాగించి ఉన్న సందర్భంలో ఆ కొన్ని పార్టీలు సాగించి ఉన్న విమర్శ కున్నూ ముడిపెట్టడంలో సామంజస్యాన్ని అర్థం చేసుకోవడమే కష్టం అవుతున్నది. ఒక చెకోస్లావాకియాతోనే కాదు, తూర్పు ఐరోపా రాజ్యాలతోను, రష్యాతోను మనం జరుపుతున్న వ్యాపారంలో కొన్ని లోపాలు ఉన్నాయని నివుణులే భావిస్తున్నారు. ఆ విషయం అట్లా అని చెప్పడానికిన్నీ, ఈ జరిగిన దండయాత్రను ఖండించడానికిన్నీ పొంతన కుదరదన్న పద్ధతిలో వాదన చెయ్యడంలో ఉన్న ప్రయోజనం ఏమిటో కూడా అర్థం కాకుండా ఉంది.

చెకోస్లావాకియాలో ఏ ని జరిగిందో, ఆ జరిగిన దాని పరిణామాలు ఎట్లా ఉంటాయో గ్రహించినప్పుడు, భారత ప్రభుత్వం ఇంకా కొంత ధైర్యాన్ని అవలంబించి ఉన్నదేమో అనిపిస్తుంది. అందువల్ల ఇప్పుడు ఆ ఉదంతం తర్వాత జరిగిన సంఘటనల వలన, సంభవించిన పరిణామాల వలన తేలింది ఏమి లేదు తేలింది అని అవరైనా అనుకుంటే అది భ్రమ మాత్రమే గాని వాస్తవికత కాజాలదు.

ఇప్పుడు చెకోస్లావాకియా ఉదంతం పరిణామాలు ఎట్లా ఉన్నాయి? ఆ ప్రదేశం నుంచి, ఇతర దేశాల సైన్యాలు ఉపసంహృతాలైనంత మాత్రంచేత పరిస్థితి కుదటపడటం లేదు. చిన్న రాజ్యాలకు, మధ్యరకం రాజ్యాలకు, ఇటువంటి ప్రహారం నిరిగి సంభవించదన్న హామీ ఇచ్చుట ఎక్కడా లేదు. ఈ విషయాన్ని యుగోస్లావియా చాలా దక్కగా గ్రహించింది అందుకే రష్యా మొదలైన రాజ్యాలు చెకోస్లావాకియాపై చేసిన పనిని ఖండించింది.

అందువల్ల ఈ చెకోస్లావాకియా ఉదంతంలో తర్వాత జరిగిన సంగతులు భారత ప్రభుత్వ వైఖరిని సమర్థిస్తున్నాయి అని ఎవరన్నా అంటే, అప్పుడు ఆ వ్యవహారం అంతటిలో ఇమిడి ఉన్న ఈ అసలు విషయాన్ని దాటవేస్తున్నారనే చెప్పవలసి ఉంది. ఒక దేశం అంతరంగిక వ్యవహారాలలో ఇంకొకరు ప్రమేయం పెట్టుకోరాదు అన్న సూత్రాన్ని పెట్టుకొన్నప్పుడు, ఆ ప్రమేయం లేకుండా చెయ్యడానికి భారత ప్రభుత్వం చేసిన లేక చేస్తున్న పని ఏమిటన్న ప్రశ్న గూడా వస్తుంది. ఈ విధంగా చూస్తే, ఇప్పుడు భారత దేశం ఈ వ్యవహారంలో అనుసరించిన వైఖరి ఏ విధంగాను భుజాలు కొట్టుకొని, సంతోషించవలసిన విషయంగా మాత్రం కనిపించదు.

ప్రభుత్వాన్ని విమర్శించడం కోసమే కొన్ని ప్రతిపక్షాలు, చెకోస్లావాకియా విషయంలో ప్రభుత్వం అవలంబించిన వైఖరిని విమర్శించాయి అని, లేక ఇంకా ఎందుకో చేశాయని అన్న పద్ధతి విమర్శ ఎవరు చేసినా అది హర్షించదగింది కాదు. ప్రపంచంలో ఒక చోట ఒక ఘోరం జరిగిపోతూ ఉంటే అది ఘోరం అని చెప్పడం తప్పా? పైగా ఈ కొన్ని పార్టీలు కొన్ని రోజుల క్రితం చెకోస్లావాకియాతో ఆర్థిక సహకారాన్ని గురించి విమర్శించి ఉన్నాయన్న విషయాన్నీ, రష్యా మొదలైన రాజ్యాలు చెకోస్లావాకియా మీద దండయాత్రను సాగించి ఉన్న సందర్భంలో ఆ కొన్ని పార్టీలు సాగించి ఉన్న విమర్శ కున్నూ ముడిపెట్టడంలో సామంజస్యాన్ని అర్థం చేసుకోవడమే కష్టం అవుతున్నది. ఒక చిన్న రాజ్యం మీద, అది కమ్యూనిస్టు రాజ్యమైనా, లేక మరి ఇంకో రాజ్యం అయినా, తాను స్వయంగా గాని, లేక మరి కొన్ని రాజ్యాలను కిట్టుకొని గాని, దండయాత్రకు అక్రమణకు దిగవచ్చా? ఈ దిగడం సమితి ప్రణాళికకు గాని, అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు గాని విపరీతమైన విషయమా? ఇదే ఇక్కడ సమస్య.

ఇక్కడ ఆ రాజ్యం ఆ సైన్యాలను ఆహ్వానించి ఉంటే, అది వేరే విషయం. చెకోస్లావాకియాలో అట్లా జరగలేదన్నది, అప్పటికీ కాదు; ఆ తర్వాత సంఘటనలవలన కూడా వ్యక్తం అయింది. ఇప్పుడు ఆ జరిగిన దానిని ఖండించడమూ, ఖండించకపోవడమూ అన్నది సమస్య కాదు. జరిగిన పని మంచిదా, కాదా అన్నది, ఆ ప్రపంచంలోను అగ్రరాజ్య స్థితిని అనుభవిస్తున్న రాజ్యాలు ఎట్లా వ్యవహరించాలి, వారి బాధ్యతలు ఏమిటి అన్నది ఇప్పుడు తేలవలసిన సమస్యగా తయారైపోయింది. అందువల్ల ఇప్పుడు ఆ ఉదంతం తర్వాత జరిగిన సంఘటనల వలన, సంభవించిన పరిణామాల వలన తేలింది ఏమి లేదు తేలింది అని ఎవరైనా అనుకుంటే అది భ్రమ మాత్రమే గాని వాస్తవికత కాజాలదు.

# చేపలుపట్టే రేవులుగా భీమునిపట్నం, కళింగపట్నం

## ప్రభుత్వ యోచనలో తలవని

## మంత్రి శ్రీ నరసింగరావు వివరణ

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, సెప్టెంబరు 6: భీమునిపట్నం, శ్రీకాకుళంజిల్లా కళింగపట్నం రేవులను చేపలుపట్టే రేవులుగా రూపొందించుట ఆలోచనలో వుందని రహదారులమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు మొన్న "ఆంధ్రపత్రిక" విలేఖరితో చెప్పారు. ఈ కార్యక్రమము వార్షిక ప్రణాళికా కాలంలో జరుగగలదని అన్నారు.

జాతీయ రహదారి తరలింపు కార్యక్రమం కేంద్రప్రభుత్వం అడిగిన 40 లక్షల రూపాయలు మంజూరుచేస్తే 1969 జూలై నాటికి పూర్తి అవుతుందన్నారు.

ఇప్పటికి రూ. 35 లక్షలు కేంద్రప్రభుత్వం ఇచ్చింది.

విస్తృతమవుతున్న రక్షణ నౌకాశ్రయం దృష్ట్యా, తక్కిన పరిశ్రమలదృష్ట్యా విశాఖపట్నం దగ్గర గాజువాక నుంచి—హెచ్పీ వెనల్సులాండ్ స్లేట్సు పరిశ్రమ ప్రక్కగా ఏరోడ్రోము ప్రక్కగా గ్రాండ్ట్రంక్ రోడ్డు తరలింపవలసి వచ్చింది. ఈ రోడ్డు అనంతగిరి—అరకు రోడ్డులో బుచ్చిరెడ్డిపాలెం దగ్గర కలుస్తుంది.

రైలుకైనులమీద బ్రిడ్జి నిర్మాణమవుతూంది. ఇదికాక రెండు పెద్ద బ్రిడ్జిలు నిర్మించాలి. ఆఖరుకి మాధవధార—సీతమ్మధార కొండలప్రక్కగా రోడ్డువచ్చి కొత్తూరు దగ్గర గ్రాండ్ట్రంక్రోడ్డులో కలుస్తుంది.

శ్రీ నరసింగరావు మొన్న ఉదయం విశాఖపట్నం పురపాలక సంఘం ఆదీనంలోవున్న రోడ్లను, ప్రభుత్వ రహదారులను తనికీ చేశారు.

—:o:—

# కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరగదు

## సాదిక్ స్పష్టీకరణ

శ్రీనగర్, సెప్టెంబర్ 6: కాశ్మీరులో ప్లెబిసైట్ జరపాలని కొందరు వ్యక్తులు ఆసక్తంగా కోరినా, 'ఈ రాష్ట్రంలో ప్లెబిసైట్ ఎన్నటికీ జరగదని' ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ నేడిక్కడ ప్రకటించారు.

చాలాకాలం క్రిందటనే కాశ్మీరు భారత్‌లో అంతర్భాగమైపోయిందని, దానిని ఎవరూ వెనక్కి మళ్లించలేరనీ ఆయన పేర్కొన్నారు.

నగర, జిల్లా కాంగ్రెస్ సంఘం సమావేశములో ప్రసంగిస్తూ, ఎన్నికలను బహిష్కరించాలని కొన్నిపార్టీలు చేసిన విజ్ఞప్తి 'ప్రజాస్వామ్య విరుద్ధమని', ఎన్నో త్యాగాలు చేసి ప్రజలు సాధించుకొన్న హక్కును వారికి కాకుండా చేసే ప్రయత్నమని ఆయన అన్నారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి గట్టి పునాదులు వేయడానికి, పౌర హక్కులు పత్రికలకు, అభిప్రాయ ప్రకటనకు పూర్తి స్వాతంత్ర్యం పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్నదని ఆయన చెప్పారు.

కాశ్మీర్ ప్రజలు మొదటిసారిగా 1967లో బాలెట్ పెట్టెను చూశారనీ, వోటు హక్కును వినియోగించుకున్నారనీ ఆయన అన్నారు. వారు మొదటిసారిగా తమ వోటు హక్కు విలువను గుర్తించి స్వేచ్ఛగా దానిని ఉపయోగించుకున్నారన్నారు.

స్వతంత్ర ప్రభుత్వం, ప్రజా ప్రాతినిధ్యం గల శాసనసభ కావాలని ఒకప్పుడు కోరినవారే ఇప్పుడు ప్రజలు తమ వోటు హక్కును వినియోగించుకోవడంలో అడ్డు తగలడం చిత్రంగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

అవామీ కార్యాచరణ సంఘం అధ్యక్షుడు సువల్వీ ఫరూకీ విషయం ప్రస్తావిస్తూ, ఆయనకు తమ చుట్టూ అంధకారం మినహా మరేమీ కనిపిస్తున్నట్లు లేదని శ్రీ సాదిక్ అన్నారు.

—:o:—

కలకత్తా, సెప్టెంబరు 6: పశ్చిమబెంగాల్ మిద్నపూర్ జిల్లాలో యునైటెడ్ ఫ్రంట్ తమ అభ్యర్థులను నిలబెట్టడం లేదు. పి. ఎస్. పి. కి అనుగుణంగా యీ జిల్లా స్థానాలను వదలి వేస్తున్నట్లు ప్రకటించింది. పి. ఎస్. పి. వారు ఫ్రంట్ వ్యతిరేక ప్రచారం చేయమని కేవలం కాంగ్రెసునే వ్యతిరేకిస్తామని హామీయిచ్చిన ఫలితంగా ఐక్య సంఘటన యీ నిర్ణయం తీసుకున్నది.

# ప్రతిఘటన మితవాద తత్వాలకు మధ్యేమార్గం

ఆగ్రా, సెప్టెంబరు 6: ఆధునిక భారత దేశంలో కానవచ్చే, ప్రతిఘటన తత్వం, మితవాదతత్వాలకు మధ్యే మార్గం కనుగొన వలసిందిగా ఉత్తర ప్రదేశ్ గవర్నర్ డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, 3వ తేదీన 8వ భారత సాంఘిక శాస్త్రజ్ఞుల మహాసభ అంతిమ సమావేశంలో మాట్లాడుతూ విజ్ఞప్తి చేశారు.

ఈ మహాసభ ఆగ్రా విశ్వవిద్యాలయంలో జరిగింది.

ఒక వంక మేధావులు సాంఘిక విలువలను ప్రతిఘటించి, ఆధునికత తీసుకొనివచ్చేందుకు ప్రయత్నించుతూ ఉంటే, మరి కొందరు, పునరుద్ధరణ తత్వం ద్వారా, మితవాద తత్వం ద్వారా, అభివృద్ధి నిరోధకతత్వం (అబ్‌స్ట్రాక్షన్ ఆఫ్ రాంటిజమ్) ద్వారా సంఘాన్ని ప్రభావం కల్గించాలని ప్రయత్నిస్తున్నారు. ఇది వింత పరిస్థితి, అని శ్రీ గోపాలరెడ్డి పేర్కొన్నారు.

గత 30లేక 40 ఏండ్లలో అంతకు ముందు 30 ఏండ్లలో జరగనన్ని ఎక్కువ మార్పులు జరిగినవని, ఎంతో కాలం నుంచి వస్తున్న పద్ధతులు, మార్పు చెందుతూ, సాంఘిక వాతావరణంలో అంతటా మొత్తం మీద మార్పు కల్గుతున్నదనీ శ్రీ రెడ్డి అన్నారు.

"మార్పుకు తగినట్లు మనం సర్దుబాటు చేసుకొని, ఎదురయే సమస్యలను పరిష్కరించుటకు ప్రయత్నించుట ఆవశ్యకం" అన్నారు.

# ఎం. వి. రెడ్డి లేదంటే కాంగ్రెస్‌పార్టీ

## నాయకత్వ సమస్య

### పోటీకి బిజ్రా సంసిద్ధత

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5: మధ్యప్రదేశ్ శాసనసభా కాంగ్రెస్‌పార్టీ నాయకత్వానికి పోటీ చేయటానికి రాజానరేష్‌సింగ్ అయిష్టంగా ఉంటే, తాను పోటీ చేయగలనని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి.పి. మిశ్రా నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు.

ప్రస్తుతం పార్టీ నాయకుడుగా ఉన్న శ్రీ శ్యామచరణశుక్లా పదవిని కొందరు పార్టీ సభ్యులు సవాలు చేస్తున్నారు. ఆయనకూడా పత్రికా విలేఖరుల ప్రశ్నలకు జవాబిస్తూ, 'అనివార్యమైతే' పోటీకి తాముకూడా సిద్ధంగానే ఉన్నామని స్పష్టంచేశారు.

# ఇజ్రేల్‌పై ఈజిప్టు కవ్వింపు చర్యలు

## భద్రతామండలిలో అమెరికా, బ్రిటనుల విమర్శ: ఇజ్రేలీలకు గట్టి సమర్థన

న్యూయార్క్, సెప్టెంబర్ 6: సూయజ్ కాల్వ తూర్పుతీరానగల ఇజ్రేలీ గస్తీదళంపై గత వారంలో దాడి జరగడానికి బాధ్యత ఈజిప్టుదేనని అమెరికా, బ్రిటన్‌లు నిన్న భద్రతామండలిలో ఖండించాయి. ఈ సంఘటనలో ఇజ్రేల్‌ను ఈ రెండు దేశాలు బలపరచాయి

అమెరికా ప్రతినిధి జార్జిబాల్ మాట్లాడుతూ, ఈజిప్టు చర్యను ఖండిస్తూ, భద్రతా మండలి వీలైనంగా సముచితరీతిలో తీర్మానం చేయాలని గట్టిగా కోరారు.

బ్రిటిష్ ప్రతినిధి లార్డ్‌కార్డన్ మాట్లాడుతూ, తన గస్తీదళంపై కాల్పులు జరిగినట్లు ఇజ్రేల్ కట్టుకథను సృష్టించినదని ఈజిప్టు చేస్తున్న వాదాన్ని నిరాకరించారు. ఈజిప్టు పైనికులు పెట్టిన మందుపాతర్లు ప్రేలి ఇజ్రేలీ గస్తీ పైనికులు మరణించిన సందర్భంలో ఆ ప్రాంతంలో సమితి పరిశీలకులు కలరన్న సాక్ష్యాన్ని జార్జిబాల్, లార్డ్ కార్డన్‌లు పునరుద్ఘాటించారు.

ఈ దాడిలో యిద్దరు ఇజ్రేలీ పైనికుల్ల మరణించగా, మరొకరి జాడ తెలియలేదని ఇజ్రేల్ ప్రతినిధి చెప్పారు.

సమితి పర్యవేక్షక బృందం ప్రధానాధికారి లెఫ్టినెంట్ జనరల్ ఆడ్‌బుల్ మరణించినవారి శవాలు తమ సిబ్బందికి కనిపించలేదని, ఆ శవాలను వెంటనే పాతిపెట్టారని ఇజ్రేలీలు తెలిపారని పేర్కొన్నారు.

ఈజిప్టు ప్రతిని మహమ్మద్ అవాద్ ఎల్‌కోనీ మాట్లాడుతూ ఇజ్రేల్ గస్తీదళంపై జరిగినదాడితో తమ దళాలకు ఎలాంటి సంబంధంలేదని ఇజ్రేలీ పైనికుడు అవహేళించబడిన సమాచారం కూడా కైరో అధికారులకు తెలియదని చెప్పారు.

గత ఏడాది నవంబరు 22వ తేదీన మండలి ఆమోదించిన తీర్మానానికి ఇజ్రేల్ కట్టుబడి వుండటంలేదని ఆయన ఆరోపించారు.

మండలి తీర్మానం ఫలితంగానే సమితి దూతగా గున్నార్‌జారింగ్ పశ్చిమాసియాకు పంపబడినారు.

మండలి తీర్మానాన్ని తాము పూర్తిగా ఆమోదించి అమలుపరచడానికి సిద్ధంగా వున్నామని శ్రీ ఎల్‌కోనీ పునరుద్ఘాటించారు.

మళ్లీ సమావేశమయ్యే తేదీ ప్రకటించకుండా భద్రతామండలిలో పశ్చిమాసియాపై చర్చ వాయిదాపడింది.

# జనసంఘం అభ్యర్థి ఓట్లు కాంగ్రెసు పార్టీదిగా లెక్కింపు

## స్వామి రామేశ్వరానంద్ అప్పీల్ పైసుప్రీం కోరు జరిపిన తీర్పులో వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6: 1967 ఫిబ్రవరి మాసంలో కార్నాల్—2 నియోజక వర్గం నుంచి లోక్‌సభకు జరిగిన ఎన్నికలలో పాల్గొన వోట్లు కట్టనొకటి నిన్న సుప్రీంకోర్టులో విప్పతీసి తిరిగి లెక్కించగా ఆశ్చర్యకరమైన ఫలితం వెల్లడి అయింది.

జనంలో క్రిక్కిరిసి ఉన్న కోర్టు హాలులో భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం. హిదయతుల్లా, సీలువేయబడిన ఒక ప్యాకెట్‌ను స్వయంగా విప్పతీశారు. అందులో కాంగ్రెసు అభ్యర్థికి వచ్చినవిగా ఎన్నికల అధికారిచే లెక్కించబడిన 50 బాలెట్ పత్రాలను పరిశీలించగా ఒకే ఒక వోటు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మదోలాల్‌కు, మిగతా 49 వోట్లు జనసంఘం అభ్యర్థి స్వామి రామేశ్వరానంద్‌కు వచ్చినట్లు, తేలింది. కాంగ్రెసు అభ్యర్థికి వచ్చిన వోటుకట్టలో మొదటిది. మిగతా 49 వోట్లు దాని క్రింద ఉన్నాయి.

లోక్‌సభకు శ్రీ మదోలాల్ ఎన్నికను సవాలు చేస్తూ తాను పెట్టుకున్న దరఖాస్తును పంజాబ్, హర్యానా హైకోర్టు త్రోసివుచ్చగా స్వామి రామేశ్వరానంద్ సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకున్నారు. దానిపై తిరిగి వోట్లు లెక్కింపు జరగాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఎన్నికలలో స్వామి రామేశ్వరానంద్ జనసంఘం అభ్యర్థిగాను, శ్రీ మదోలాల్ కాంగ్రెసు అభ్యర్థిగాను నిల్చారు. వారికి వరుసగా 1,68,001 వోట్లు, 1,68,204 వోట్లు వచ్చాయి. లెక్కింపులో జరిగిన అక్రమాలవల్లనే కాంగ్రెసు అభ్యర్థికి 203 వోట్లు అధికంగా వచ్చినట్లు తేలిందని శ్రీ రామేశ్వరానంద్ తమ దరఖాస్తులో పేర్కొన్నారు. శ్రీ మదోలాల్ వివిధ రకాల అక్రమాలకు పాల్పడ్డారని కూడా ఆరోపించడం జరిగింది. ఇందుకు సమాధానంగా శ్రీ మదోలాల్, స్వామి రామేశ్వరానంద్‌పై "ప్రత్యారోపణలు" చేస్తూ ఒక దరఖాస్తు పెట్టుకున్నారు. హైకోర్టు ఈ రెండు దరఖాస్తులను త్రోసి పుచ్చింది. దానిపై దరఖాస్తుదారు, ప్రతివాది కూడా సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకున్నారు.

ఉభయ పక్షాల వాదాలు విన్న అనంతరం జస్టిస్—రురూసీ పోలింగ్ స్టేషన్ బాలెట్ పెట్టె విక్కిలి వివాదాస్పదమైనదిగా కోర్టు అభిప్రాయ పడింది. ప్రధాన న్యాయమూర్తి శ్రీ హిదయతుల్లా, న్యాయమూర్తి శ్రీ జి. కె. మిట్టర్ ఆ పెట్టెను కోరు లో బహిరంగంగా తెరిపించి, అందులో ఉన్న బాలెట్ పత్రాలను తనిఖీ చేశారు.

ప్రధాన న్యాయమూర్తి తనిఖీ చేసిన మొదటి కట్టలోనే జనసంఘానికి పడిన 49 వోట్లు, కాంగ్రెసుకు వచ్చిన వోట్లుగా తప్పుడులెక్కవేయబడినట్లు తేలింది. ఆ మీదట ప్రధాన న్యాయమూర్తి మిగతా కట్టలను తనిఖీ చేయవలసిన అవసరం ఉన్నదా? అని శ్రీ మదోలాల్ తరపు న్యాయవాదిని అడిగారు. శ్రీ మదోలాల్‌కు 16 వేలకు పైగా వోట్లు వచ్చిన మనీ, వివాదం పై సరియైన నిర్ణయానికి వచ్చేందుకు వోట్లన్నిటినీ తిరిగి లెక్కించడం అవసరమనీ న్యాయవాదిఅన్నారు.

—:o:—

# శ్రీ కె. కె. శెట్టి

## మైసూరు శాసనమండలి

### అధ్యక్షుడుగా ఎన్నిక

బెంగుళూరు, సెప్టెంబరు 6: మైసూరు శాసన మండలి అధ్యక్షుడుగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె.కె. శెట్టి నిన్న ఎన్నికయ్యారు.

శ్రీ శెట్టి ఎన్నికకు సంబంధించిన తీర్మానం ఒక్కటే సరిగ్గా వున్నదని తాత్కాలిక అధ్యక్షులు ప్రకటించారు. ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ బాలకృష్ణగౌడా (ఇం) ఎన్నిక తీర్మానాన్ని సక్రమంగా బలపరచడం జరగలేదని దానిని త్రోసిపుచ్చారు.

# మార్షల్ టిటో హెచ్చరిక

(1వ పేజీ తరువాయి)

గౌరవించుకొనడం నిరంకుశాధికారాన్ని నిషేధించడం అత్యంత ప్రాముఖ్యాన్ని కలిగి ఉన్నది.

"ప్రచ్ఛన్నయుద్ధ వాతావరణాన్ని రూపుమాపడంలో విబంధ రాజ్యాలు సన్నిహిత సహకారంతో కృషిచేయడం అవసరం. పైన పేర్కొన్న అవసరాల దృష్ట్యా విబంధ రాజ్యాలు శిఖరాగ్ర సమావేశం జరుపడం అత్యావశ్యకమని విదితమవుతున్నది. బల ప్రయోగ విధానాలను నివారించడంలో అన్ని శాంతి కాముక, అభ్యుదయకర శక్తులు కృషికి ఈ శిఖరాగ్ర సభ సమాహర్త ప్రయోజనాలను చేకూర్చగలదని విశ్వసిస్తున్నాను".

మారిటానియా అధ్యక్షునికి ఈ విందు బ్రయోని దీవిలో జరుపబడింది.

చెకోస్లావాకియాలో సోవియట్ జోక్యాన్ని యుగోస్లావియా నిన్న ఖండించింది. సోవియట్ చర్య అంతర్జాతీయంగా విపరిణామాలకు దారి తీయగలదని హెచ్చరించింది.

యుగోస్లావియా విదేశాంగశాఖ ఉపమంత్రి డిమిన్ బెలోవస్కీ జెనీవాలో జరిగిన అణ్వస్త్ర నిషేధ మహాసభలో మాట్లాడుతూ, చిన్న, మధ్యరకం దేశాలు సైనిక సంధులలో భాగస్వాములుగా ఉన్నా, లేకపోయినా ప్రస్తుత పరిణామాలను బట్టి వాటికి ప్రమాదం ఏర్పడిందని, ఈ దేశాల జాతీయ స్వాతంత్ర్యం, ప్రాదేశిక సమగ్రత ప్రమాదంలో పడినవని చెప్పారు.

# ఉపాధ్యాయుల జీతాలు మెరుగు పరచే యత్నం

## రాష్ట్ర విద్యామంత్రి నరసింహారావు హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 6:

రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో వుంచుకుని ఉపాధ్యాయుల జీతభత్యాలను వీలైనంతవరకు మెరుగు పరచడం జరుగుతుందని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు హామీ ఇచ్చారు

"ఆర్థిక విషయాలకు సంబంధించినంత వరకు విద్యామంత్రి చేయగలిగినదల్లా నచ్చచెప్పటానికి ప్రయత్నించడమే"నని కూడా ఆయన నిన్నరాత్రి ఇక్కడ ఉపాధ్యాయ దినోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ అన్నారు

ఉపాధ్యాయుల కోరికలను త్వరలో కూలంకషంగా పరిశీలించి, వీలైన సహాయం చేయడం జరుగుతుందనీ, ఆ మీదట ఈ కోరికలను కొంతకాలంపాటు కట్టిపెట్టి, విద్యా సమస్యం సరిష్కారంలో ఉపాధ్యాయులు ప్రభుత్వంతో సహకరించాలనీ విద్యామంత్రి సూచించారు.

"తృప్తి చెందిన ఉపాధ్యాయుడు దేశానికి పెట్టనికోట. వ్యక్తిగతంగా ఉపాధ్యాయుల కోరికలు రెండుపూటల భోజనం, ఉండటానికి ఇల్లు, ఇతర కనీసావసరాలు—చాలా స్వల్పమైనవి. అయితే వీటిని మొత్తం మీద పరిశీలిస్తే చాలా జటిలమైనవిగా కనిపిస్తాయి" అని ఆయన వివరించారు.

సమస్య జటిలంగా ఉన్నందువల్లకాక, బృహత్తరమైనదికావడమే ప్రభుత్వానికి దిగ్భ్రమ కలిగిస్తున్నదనీ, కేవలం ఉపాధ్యాయులకే కాక, 50 కోట్ల మంది భారతీయులకు కనీస సదుపాయాలు కల్పించవలసి ఉన్నదనీ, శ్రీ నరసింహారావు అన్నారు.

"జనాభా పెరుగుతున్న కొద్దీ ఈ సమస్య మరింత పెద్దదవుతోంది. విద్యారంగంలో విస్తరణవ్యయకతకు, ఉన్నదానిని పటిష్ఠం చేసుకునే కృషికి మధ్య సంఘర్షణ కలుగుతోంది"అని ఆయన వివరించారు.

ఉపాధ్యాయునకు ప్రధానంగా కావలసినవి సమాజంలో ప్రతిపత్తి, తాను పని చేస్తున్న శాఖలో పరిపాలనా విషయాలకు సంబంధించి సహాయం, మెరుగైన జీతాలు అని మంత్రి తెల్పారు.

"మన సమాజం ఉపాధ్యాయులకు సముచిత మైన స్థానం ఎప్పుడూ నిరాకరించలేదు. తల్లిదండ్రుల తరువాత స్థానం ఉపాధ్యాయునిదే. బిడ్డకు ఉపాధ్యాయుడు చేసే మేలును డబ్బుతో లెక్కకట్టే వీలులేదు"అని శ్రీ నరసింహారావు పేర్కొన్నారు.

ఉపాధ్యాయనిధిని ప్రస్తావించి, ఈ నిధి ఐదు సంవత్సరాల క్రితం ప్రారంభమైనప్పటికీ ఇంతవరకు నామమాత్రంగానే ఉన్నదనీ, వచ్చే ఏడాదికి ఇది బాగా వృద్ధి చెందాలనీ మంత్రి సూచించారు.

విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఎల్. బుల్లయ్య స్వాగతం చెబుతూ, రాష్ట్రంలో దాదాపు 811 మంది ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయుల నిధి నుంచి ఆర్థిక సహాయం అభిషేకయబడిందని తెల్పారు.

హైకోర్టు న్యాయమూర్తి శ్రీ అప్పల సాంబశివరావు ప్రసంగిస్తూ, ఉపాధ్యాయుడు ఆదర్శప్రాయమైన తన ప్రవర్తనద్వారా సంఘ ఆదర్శాన్ని నెలకొల్పాలనీ, ఇందుకు సహనం, కష్టపడి పని చేయడం అవసరమనీ, ఉపాధ్యాయులలో ఈ లక్షణాలు కొరవడుతున్నవనే అనుమానం తనకు కలుగుతున్నదనీ అన్నారు.

పిల్లలను తీర్చిదిద్దటంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిర్వహించవలసిన బాధ్యతను శ్రీమతి కె. శ్రీనివాసన్ వివరించారు. చిన్న వయస్సు నుండి పిల్లలకు దేశ భక్తి కలిగించాలని ఆమె కోరారు. నగర పౌరక సంఘ సభ్యురాలు శ్రీమతి ఖదీజాఆలంఖుండ్ మిరికూడా ప్రసంగించారు. డిప్యూటీ డైరెక్టరు శ్రీ వి. రామచంద్రన్ వందన సమర్పణ చేశారు.

తుపాకి ధర్మం 2

# ఎడ్ కార్వెర్

★

కథ: శ్రీ హారీ విషన్

కార్వెర్ రాంచిలో.....

ఒకడు:— బిల్లీకు స్లిమ్! అట్లాకూడదు. ఆ కూర్కలున్నూ, ఆ నిమ్మకాయలున్నూ అట్లా పోతున్నారు.

[illegible]:— ఇట్లా రావడం లేదు సరా! వస్తున్నారంటావా?

ఒకడు:— ఏమైనా సరే. దొరవారిని చేరడం మంచిది. పిల్ల సంగతి ఏమిటో ఆయన తప్పకుండా చూస్తాడు.

కార్వెర్:— సరే! వీళ్లేం తెలుసు? తీతను పట్టణం నుంచి వెళ్లుతున్నాడు. అంతేనా? అది ఒక విధంగా మంచిదంటావా, కాదంటావా? ఇప్పట రాంచిలో చూస్తే, సరుకు సరంజామా అంతా అయిపోయింది. సరే లేండోమ్. గుర్రాల్ని కట్టండి. మనం బజారుకు పోతున్నాం.

# *దినఫలం*

నూతనవ్యవహారాలకు: సెప్టెంబరు 7 శనివారం—తిథి మంచిది. నక్షత్రం మంచిది కాదు. 8 ఆదివారం—మంచిది.

ప్రయాణాలకు: సెప్టెంబరు 7 శనివారం తిథి మంచిది. నక్షత్రం మంచిదికాదు. (కాలదండయోగం సామాన్యం) 8 ఆదివారం—తిథి మంచిది. నక్షత్రం సామాన్యం (స్థిర యోగం సామాన్యం.)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును, గమనించవలెను.)

జన్మదినఫలం: సెప్టెంబరు 7—మీ వ్యయతనములు సులువుగా నెరవేరతాయిగాని యితరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. వృత్తిలో సాటివారితో పోటీ పెరుగుతుంది. వ్యాపారంలో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. ఆర్థిక వ్య

బెండపూడి హత్యకేసు :

# కాకినాడలో బుల్లెమ్మ, బెండపూడిలో అప్పారావుల కాపురం

## మంగాయమ్మ అప్పులు, కుటుంబసంబంధాలు వివరిస్తూ గ్రామ మునసబు సాక్ష్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

రాజమండ్రి, సెప్టెంబరు 6 : నిన్న మరల కోర్టు ప్రారంభ మయినపుడు 48వ సాక్షి బెండపూడి గ్రామముసబు శ్రీ మద్దు కూరి జోగారావును ప్రాసిక్యూటర్ శ్రీ వెంకట రమణ చీఫ్ పరీక్ష కొనసాగించారు.

శ్రీ జోగారావు ఈ క్రిందివిధంగా చెప్పారు. 7—4—68 న 1, 2 ముద్దాయిల్ను తనికీ చేసినపుడు నేను ఉన్నాను. అప్పుడు ఎలెక్ట్రిక్ అసిస్టెంటు ఇంజనీయరు కూడా ఉన్నారు. ఇంటి మొత్తానికి తూర్పువైపు కొబ్బరి తోట ఉంది. ఆ తోట 1, 2 ముద్దాయిలదే. కొబ్బరి తోటకు తూర్పున ఉన్నవైపు మిల్లుకు బండ్ల దారి ఉంది. ఆ వైపు మిల్లులో అద్దెకు యితరుల ధాన్యం కూడా మిల్లు చేస్తుంటారు. మిల్లు 2 సంవత్సరాల నుండి పనిచేస్తున్నది. మిల్లు నుండి ట్రంకు రోడ్డు మీదికి కాలిబాట ఉంది. చేనని కాలంతో తోటకు చుట్టు కంచె కూడా ఉంది. కొబ్బరి తోటకు సమీపంలో పశ్చిమ భాగాన వంట ఇల్లు ఉంది.

సిమెంటు బెంచీలున్న భాగానికి పడమర జామచెట్లున్న ఖాళీ స్థలం వుంది. దానికి పశ్చిమానికి కాఫీహోటల్ సూర్యారావు యింటికి పోయే ద్వారం ఉంది. ఆ ద్వారం ఇంట్లో నుంచి సూర్యారావు యింటిలోకి పోవచ్చు. ఈ జామ చెట్టున్న ఖాళీ స్థలం సేడలో అరికి ఉంది. పెద్ద ఇల్లు డాబా యింటికి తూర్పుకు వంట సాలిడి ఉంది.

పంచాయితీ నామా ఏడుకొండల రమణ వ్రాశారు. నేనుసాక్షి సంతకంచేశాను. దక్షిణం వేపు ఉన్న ముందింటికి ఉన్న కరెంటు వైరు గాల్వనైజుడు వైరు తెగకొట్టగా మిగిలిపోయిన వైరు ముక్కలను రెండు కట్టేసి స్వాధీనం చేసుకున్నాము. కత్తిరించిన భాగం గుర్తుకోసం ముడి వేశాము. ఇంటి పోటోలు కూడా మా సమక్షంలోనే తీశారు. ఇంటి ప్లాను కూడా మా సమక్షంలోనే వ్రాశారు. మళ్లీ 26.4.68న పోలీసువారు కబురు చేస్తే కచ్చేరి సావిడి దగ్గరకు వెళ్ళాము. ఆ రోజున మంగాయమ్మ (1వ ముద్దాయి) యింటి వద్ద కిటికీ తాలూకు తలుపుబాపతు కొయ్యముక్కలో రక్తమరకలు ఉన్నాయని స్వాధీనం చేసుకొన్నాము. అప్పుడు ఆ గదిలో పిండి బస్తాలు ఉన్నాయి.

ప్రశ్న : చనిపోయిన అప్పారావు మీకు ఎలా వరుస.

సమా : పినతండ్రి.

ప్రశ్న : మీతో చనువుగా, దోస్తుగా ఉంటూరా.

సమా : అవును.

ప్రశ్న : అప్పారావు భార్య ఆయనతోనే ఉంటున్నదా.

సమా : ఆమె కాకినాడలో, యీయన బెండపూడిలో ఉంటున్నారు.

ప్రశ్న : అలా కాకినాడలో ఎంత కాలం నుండి ఉంటున్నది.

సమా : 6 సంవత్సరముల నుండి.

ప్రశ్న : వారిద్దరికీ అన్యోన్యాలు ఎలా ఉండేవి.

సమా : ఆయన 10 రోజుల కొకసారి కాకినాడ వెళ్ళుండేవారు. ఆమె సంవత్సరానికి రెండు మూడుసార్లు వచ్చి మూడు నాలుగు రోజులు ఉండి మళ్లీ కాకినాడ పోయేది.

ప్రశ్న : ఆమె కాకినాడలో ఉండటం అప్పారావుకు యిష్టమేనా.

సమా : యిష్టం లేదు.

ప్రశ్న : కాకినాడ కాపరానికి అప్పారావు డబ్బు పంపుతున్నారా.

సమా : పంపటంలేదు.

ప్రశ్న : మరి ఎవరు ఖర్చు పెడుతున్నారు.

సమా : మంగాయమ్మగారు ఖర్చు పెడుతున్నారు.

ప్రశ్న : నాలుగు సంవత్సరాలబట్టి పంటలు పండటం లేదుకదా. మరి ఎలా ఖర్చు పెట్టుతున్నారు.

సమా : ఒకవేళంగిలోనే లక్ష రూపాయల దాకా అప్పు ఉంటుందని వినికిడి.

ప్రశ్న : అప్పారావు బుల్లెమ్మ మీద ప్రేమగానే ఉండేవారా.

సమా : ప్రేమగానే ఉండేవారు బెండపూడికి ఆమెను తెచ్చుకోవాలని ఉండేది.

ప్రశ్న : ఆమెకు ఎలా ఉండేది.

సమా : అప్పారావునే కాకినాడకు రమ్మనేది.

ప్రశ్న : వరహాలమ్మ భూమి అమ్మటం విషయంలో అప్పారావు డబ్బు సహాయం చేయటం లేదు. అప్పాయిచేత (మంగాయమ్మ అబ్బ కొడుకు సెత్తజన్నాధం) దావా కూడా వేస్తున్నాను అని మంగాయమ్మ చెప్పింది.

ప్రశ్న : అప్పారావు ఆస్తి అంతా మొత్తం ఎంత ఉంటుంది?

సమా : భూమి, తోటలు, యిల్లు మొత్తం సుమారు 25 లక్షలు వుంటుంది.

ప్రశ్న : ఏంటలు లేని సమయంలో ఎన్ని బస్తాలు వస్తాయి.

సమా : సంవత్సరం లేని సమయంలో 14 లేక 15 వందల బస్తాలు. సంవత్సరం బాగా వుంటే 3 వేల బస్తాల ధాన్యం వస్తుంది.

ప్రశ్న : అప్పారావు డబ్బు విషయంలో ఏమంటుండేవారు?

సమా : చాలా జాగ్రత్త పరుడు.

ప్రశ్న : పల్లునాయుడు ఖర్చులకు డబ్బు ఇచ్చేవాడా?

సమా : ఇస్తేవాడు. కాకినాడలో ఖర్చు విషయం బాగా తెలుసు.

ప్రశ్న : మంగాయమ్మకు బెండపూడిలో గాక మరెక్కడైనా భూములున్నాయా?

సమా : మరెక్కడా లేవు. బెండపూడిలోని భూములు మాత్రమే.

ప్రశ్న : ఎండుపల్లి భూములు ఏమి చేశారు?

సమా : ఎండుపల్లిలోని భూములు 33 యకరాలు 1లక్ష 25 వేల రూపాయలకు అమ్మివేశారు. 1962లో అమ్మి వేశారు.

ప్రశ్న : ఎందు కోసం.

సమా : దానితో కాకినాడలో మేడకట్టారు.

ప్రశ్న : ఎండుపల్లి భూములు ఎలాంటివి?

సమా : మంచి భూములు. 500 బస్తాల పండేవి.

ప్రశ్న : ఆ భూములు అమ్మటానికి అప్పారావుకు యిష్టమేనా?

సమా : యిష్టం లేదు.

ప్రశ్న : అమ్మకం విషయంలో మీ ద్వారా ఏమైనా జరిగిందా?

సమా : అమ్మితే నాకే అమ్మరాదా అని అప్పారావు నాచేత అడిగించారు.

ప్రశ్న : మంగాయమ్మ, ముత్యాలరాజుల మొత్తం ఆస్తి ఎంత వుంటుంది?

సమా : 1,50 వేల రూపాయలు ఆస్తి.

ప్రశ్న : భూమి కాక యింకా యిళ్ళు వున్నాయా?

సమా : బెండపూడిలో యిళ్ళు.

ప్రశ్న : మంగాయమ్మకు పలుకుబడి వుందా

సమా : పలుకుబడి అంతా మంగాయమ్మదే.

ప్రశ్న : అప్పారావు అంటే?

సమా : అప్పారావు అంటే గ్రామంలో ప్రజలకు అభిమానం.

ప్రశ్న : 1967 ఎన్నికలలో వీరిద్దరు ఒకరికే పనిచేశారా?

సమా : అప్పారావు ఒకరికి. మంగాయమ్మ ప్రత్యర్థికి పని చేశారు. అప్పారావు బుల్లిబాబు (గెలిచినాయన)కు పని చేశారు. ఆయన కాలా జనార్దనరావుకు పని చేశారు. పోలింగు రోజున పోలింగ్ స్టేషన్‌కు కూడా వెళ్ళారు.

ప్రశ్న : మంగాయమ్మ రాజకీయాలలో కూడా ప్రవేశించి ఎన్నాళ్ళయింది?

సమా : 6 సంవత్సరాలు.

ప్రశ్న : బెండపూడిలో బ్యాంకు ఆఫీసు ఎప్పుడు కట్టారు?

సమా : 5 సంవత్సరాలయింది.

ప్రశ్న : ఆ బ్యాంకు ఆఫీసు కట్టడంలో ఏమైనా తగాదా వుందా?

సమా : భూమి అప్పారావు యిచ్చాడు. బ్యాంకు ఆఫీసు బెండపూడిలో వుంచటానికి అప్పారావు అబ్బడు రామచంద్రచౌదరికి కంట్రాక్టు యిచ్చి బాగా ఖర్చు పెట్టించి కోటమంజూరుకు బ్యాంకు ఆఫీసు పోకుండా చేసేందుకు 25 వేల రూపాయలదాకా ఖర్చు చేసింది.

ప్రశ్న : కట్టించేందుకు డబ్బు ప్రభుత్వం దేనా?

సమా : అవును.

ప్రశ్న : పంచాయితీ అధ్యక్షులుగా అప్పారావు ఎన్నాళ్ళనుండి వున్నాడు.?

సమా : 10 సంవత్సరాల నుండి.

ప్రశ్న : పంచాయితీ ఎన్నికలలో పోటీలు వున్నాయా?

సమా : లేవు.

ప్రశ్న : పంచాయితీ సమావేశానికి వెళ్ళారుకదా ముత్యాలరాజును ఎప్పుడుచూశారు?

సమా : మరునాడు ఆదివారం శనివారం ఉదయం 10 గంటలకు వచ్చాడు. 10 గంటలకు బస్సులో వచ్చాడు. నేను ఉదయం 7 గంటలకు వెళ్ళాను.

ప్రశ్న : ముత్యాలరాజు ఏమైనా అడిగారా?

సమా : ఎక్కడ నుండి యిప్పుడు వస్తున్నారు అని అడిగారు. కాకినాడ నుండి యిప్పుడే వస్తున్నాను. నాకేం తెలియదు. 'ఇమేడియట్' "ఇమేడియట్" అంటూ లోపలికి వెళ్ళారు.

ప్రశ్న : శవం వద్ద ఆగటం గాని ఏమైనా చేశాడా?

సమా : దక్షిణం వైపు ఇంటిలోపలకు వెళ్ళిపోయాడు.

ప్రశ్న : శవం తీసుకుని వెళ్ళేలోపలముత్యాలరాజు ఏడ్వటం ఏమైనా జరిగిందా?

సమా : ఏడ్వలేదు.

ప్రశ్న : శవపరీక్ష అయింతరువాత శవం తిరిగి వచ్చిందా?

24వ తారీఖు ఉదయం 11, లేక 12 గంటలప్పుడు ట్రాక్టరు మీద శవం వచ్చింది.

ప్రశ్న : తల్లి యింటికి తీసుకువెళ్ళారా?

సమా : తల్లి చూచిన తరువాత ట్రాక్టరు మీదనే స్మశానానికి తీసుకు వెళ్ళారు.

ప్రశ్న : బోరింగులు కట్టి మామూలుగా పనిచేయుచున్న ఆచారం ప్రకారం మనుష్యులచేత తీయించి వేళ్ళకుండు తీయకుని వెళ్ళారా?

సమా : లేదు. ముత్యాలరాజు శవాన్ని ట్రాక్టరు నుంచి దింపటానికి ఒప్పుకోలేదు?

ప్రశ్న : తల్లిగారివాళ్ళు ఆచారప్రకారం తీసుకెళుతారా అని అడిగారా?

సమా : అడిగారు. తల్లివారు, భార్య యిష్టప్రకారం చేస్తాము. అని ముత్యాలరాజు అన్నాడు. అప్పుడు రామచంద్రచౌదరి కొడుకుచేత ట్రాక్టరులోనే తీసుకొని వెళ్ళమని బుల్లెమ్మ (అప్పారావు) భార్య (6వ ముద్దాయి) చెప్పింది. ఆచారం ప్రకారం తీసుకు పోతే వారు వదిలేతే తప్ప మామూలుగా వెళుతూ పోతాము. బుల్లెమ్మ (6వ ముద్దాయి) అల్లుడు రామచంద్రచౌదరి ట్రాక్టరులో వెళ్ళాము. అప్పారావు తల్లి వెళ్ళమంటే మేమంతా తరువాత వెళ్ళాము.

ప్రశ్న : అప్పారావు యింటికి బుల్లెమ్మ (6వ ముద్దాయి) ఎప్పుడు వచ్చింది.

సమా : బుల్లెమ్మ తన పిల్లలతో సహా మంగాయమ్మ పంట మనిషి (చిట్టెమ్మ 3వ ముద్దాయి)తో కలసి 22వ తేదీని తెల్లవారు జామున 2 గంటలకు వచ్చి అప్పారావు ఉండే గదిలోకి సరాసరి వెళ్ళిపోయింది.

ప్రశ్న : అప్పారావు తాను వాడే సామాన్లు, గదుల తాళాలు ఎక్కడ ఉంచేవారు.

సమా : తల్లి పెద్దది కాబట్టి తనవద్దనే ఉంచుకునేవారు.

ప్రశ్న : సి. బి. డి. వారు అడిగినప్పుడు అంతా చెప్పారా.

సమా : చెప్పాను.

ప్రశ్న : 4, 5 ముద్దాయిలను అప్పారావు చనిపోయిన తరువాత చూచారా.

సమా : మా వూళ్ళోనే చూడలేదు.

ప్రశ్న : సి. ఐ. డి. పోలీసువారు వచ్చిన తరువాత చూచారా.

సమా : చూడలేదు.

ప్రశ్న : వారిని అరెస్టు చేశారని మీకు తెలుసు

సమా : అరెస్టు చేశారని తెలిసింది.

ప్రశ్న : అరెస్టు చేసిన తరువాత చూచారా.

సమా : చూడలేదు.

ప్రశ్న : అప్పారావు మామూలుగా ధరించే దుస్తులేమిటి ?

సమా : పాడుగు చేతులల్చి, కుచ్చిళ్ళు పోసి దోవతి, పైన సమామూలుగానేసుకుంటాడు. తలకి గడియారం (స్టైకో గడియారం) రెండు ఉంగరాలు ధరిస్తాడు.

(గడియారాన్ని ఉంగరాలను చూపించగా గుర్తు పట్టాడు)

ఈ రోజు చీఫ్ పరీక్ష 1న్నర గంటలు పట్టింది.

1, 2, 6 ముద్దాయిల న్యాయవాది శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు క్రాస్ పరీక్ష:

ప్రశ్న : ప్రస్తుతం మీరు సెలవుల్లో ఉన్నారుకదా.

సమా : ఆగస్టు 14వ తేదీ నుండి సెలవుల్లో ఉన్నాను.

ప్రశ్న : బెండపూడిలో ముత్యాలరాజుకు లాక్షచెరువు ప్రక్కన కంపచాటిన తరువాత చెరువు తోట వుంది.

సమా : కొత్తగా రెండు మూడు నెలల క్రిందట వేశారు. ఎన్ని ఎకరాలో నాకు తెలియదు.

ప్రశ్న : క్రింది సంవత్సరం కూడా చెరువు తోట మీద 14 వేల రూపాయలఆదాయం వచ్చింది.

సమా : రాలేదు. తోట చచ్చి పోయింది.

ప్రశ్న : బోరింగ్‌లు త్రవ్వించారు.

సమా : 4 నెలల క్రిందట త్రవ్వించారు అంతకు ముందు కూడా అక్కడక్కడ త్రవ్వించారు.

కోర్టు ప్రశ్న : నాలుగు మాసాల క్రింద బోరింగ్ చేయించింది ఎక్కడ.

సమా : ఇంటి దగ్గర మిల్లువద్ద.

ప్రశ్న : మీ వూళ్లో చెరువు తోటల కన్నిటికి బోరింగ్ బావుల ద్వారానే.

సమా : అవును.

ప్రశ్న : అప్పారావుకు ఆస్తి ఎక్కడ ఉంది.

సమా : చంద్రాయిపాలెం, ఎండపల్లి మొత్తం 70 యకరాలు. యితర గ్రామాలలో కూడా ఉన్నాయి వాటి వివరాలు తెలియవు.

ప్రశ్న : అప్పారావుకు సాలీనా ఆదాయం ఏ మాత్రం వస్తుంది.

సమా : రూపాయల లెక్కలైతుల విషయంలో చెప్పలేము.

ప్రశ్న : క్యూరేటర్లు వచ్చి అప్పారావు ఆస్తి నేం వేశారు కదా.

సమా : నేను వెళ్ళలేదు.

ప్రశ్న : బెండపూడిలో యీ సంవత్సరం కూడా అలాగే వుందా?

సమా : అలాగే వుంది.

ప్రశ్న : యీ సంవత్సరం ఆదాయం 1 లక్ష 30 వేల రూపాయలు వచ్చిందా? (క్యూరేటరు వేలం వేస్తే అంతవచ్చింపదట)

సమా : నాకు తెలియదు.

ప్రశ్న : అప్పారావుకు సిల్కు వ్యాపారం వుండేదా?

సమా : ఎక్కువగా చేసేది నాకేమి తెలియదు.

ప్రశ్న : 5 లేక 6 లక్షల వరకు సిల్కు ఆదాయం వుంటుందా?

సమా : ఉండదు.

కోర్టు ప్రశ్న : ఎంతవరకు ఉంటుంది?

సమా : 1 లక్ష వరకు ఉండవచ్చు.

ప్రశ్న : మంగాయమ్మకూడా మీకు దగ్గర బంధువే?

సమా : అవును.

ప్రశ్న : మంగాయమ్మ సోదరుడు మద్దుకూరు వీరరాజు వున్నాడు కదా?

సమా : వున్నారు.

ప్రశ్న : అప్పారావు చనిపోయేనాటికి ఆయన మంగాయమ్మ ముత్యాలరాజు సరీగా లేరు?

సమా : సరీగానే వుండేవారు.

ప్రశ్న : వీరరాజు సోదరుడు కొండలరావు మంగాయమ్మకు కోర్టు దావాయున్నాయికదా?

సమా : యిప్పుడేవి వున్నాయి.

ప్రశ్న : 1946లో మీ తాతగారు తమ తమ్ముడు చచ్చిపోయింతరువాత వారి భార్యకు మీరు దావాలున్నాయికదా?

సమా : లేవు.

ప్రశ్న : 2వ ముద్దాయి చనిపోయిన అప్పారావు తండ్రి మీకు వ్యతిరేకంగా పని చేశారు కదా?

సమా : లేదు.

ప్రశ్న : 1955లో ముత్యాలరాజుకు రైతులకు నీరు పంపిణీ విషయంలో తగాదాలు వచ్చాయికదా?

సమా : నాకు తెలియదు.

ప్రశ్న : 1957లో 2వ ముద్దాయి ఒక బ్రతెనెత్తుకు కొడితే తిప్పల్ట వ్రాశారా?

సమా : వ్రాయలేదు.

ప్రశ్న : చిన్నజోగారావు (బుచ్చయ్య కొడుకు) మీకు సేవుతారు?

సమా : వారు అంత్రీగారి పిల్లలండి కొడుకు.

ప్రశ్న : 1956లో చిన్న జోగారావు అప్పారావు పోటీ చేశారా?

సమా : చిన్న జోగారావుకు ఎన్నికలు పోటీ చేయలేదు.

ప్రశ్న : 1958లో నిన్ను మంగతాయారిని కలిసి పెద్దాపురం డిప్యూటీ కలెక్టరు సంధి అప్పారావు 144 సిటేషన్ పెట్టారు?

సమా : లేదు.

ప్రశ్న : 1960లో మీరు మరి ముగ్గురు అప్పారావు మీద కాకినాడ కోర్టులో మామిడి తోట విషయంలో దావా వేశారా?

సమా : వేశాము. కాని రాజీ పడ్డాము.

ప్రశ్న : కాకినాడ సబ్ కోర్టులో పెర్కసుబ్బాయమ్మ మీ చిన్నానగారి భార్య మీద దావా వేశారా?

సమా : మరో వర్తికి దావా వేశారు.

ప్రశ్న : ఆ దావాలు అప్పారావు, ముత్యాలరాజు (2వ ముద్దాయి) పెట్టుబడి పెట్టి వ్యవహారం నడిపిస్తున్నారా?

సమా : లేదు.

సమా : నాకు తెలియదు.

ప్రశ్న : 1967 నుండి మీరు, అప్పారావుగారు తీవ్రంగా తగవులాడుకున్నారా ?

సమా : లేదు.

ప్రశ్న : మీరు గ్రామస్తులందరి ముందు అప్పారావు చనిపోకముందు నారం రోజుల క్రితం యీ అప్పారావు ఎలా బ్రతుకుతాడో చూస్తాను అని అన్నారా?

సమా : అంతా అబద్ధము.

ప్రశ్న : మద్దుకూరి పీర్రాజు, కేకయ్య పంచాయితీ ఉపాధ్యక్షుల ఎదుట చెప్పారు ?

సమా : అబద్ధం.

ప్రశ్న : 1955—56లో ప్రొహిబిషన్ కేసులో మీకు 5 రూపాయలు జరిమానా వేశారా?

సమా : లేదు.

ప్రశ్న : మామూళ్ళు తీసుకొని పేరిక సత్యనారాయణ చేత సారా వ్యాపారం సాగిస్తున్నారా?

సమా : మామూళ్ళు ఎవ్వరి వద్ద తీసుకోను.

ప్రశ్న : ఆయన సారా వ్యాపారం చేస్తున్నట్లు తెలుసా?

సమా : తెలియదు.

ప్రశ్న : క్యూరేటర్లు మిమ్మల్ని ఆడిగి కావలా మనిషిని పెట్టుకున్నారా?

సమా : లేదు.

ప్రశ్న : పేరిక సత్యనారాయణను, ఆయన కొడుకును మీరే పెట్టించారు?

సమా : లేదు.

(ఇంతలో విరామ సమయానికి కోరు లేచింది.)

విరామం అనంతరం:—

ప్రశ్న : ఎండపల్లిలో భూమి బుల్లెమ్మ గారిది ఎవరికి అన్నారు?

సమా : నాగంపల్లి, మునసబు గారికి అమ్మారు.

ప్రశ్న :—కోర్టు :—ఎంతకు అమ్మింది ఎలా తెలిసింది.?

సమా : ఎండపల్లి మునసబు చెప్పారు.

ప్రశ్న : ఎండపల్లి భూమి స్త్రీధనం అప్పారావుకు యిచ్చారా?

సమా : రాజీనాదలో మేడ కొన్నారు.

ప్రశ్న : బుల్లెమ్మపేరిట తనఖా దస్తావేజులున్నాయని తెలుసా?

సమా : తెలియదు.

ప్రశ్న : పంచదార ఫ్యాక్టరీలో షేర్లు వున్నాయని తెలుసా?

సమా : నాకు తెలియదు.

ప్రశ్న : ఆ బాబుకు ద్వారా ఆదాయం ఆమె అప్పారావు ద్వారానే రాబట్టు కుంటున్నదా?

సమా : నాకు తెలియదు.

ప్రశ్న : యీ స్త్రీ ధనపు డబ్బుతో (ఎండపల్లి భూమి బాతతు) కాకినాడలో మేడ కొన్నారని ఎలా తెలుసు?

సమా : అప్పారావు చెప్పారు.

ప్రశ్న : కాకినాడ మేడ వెంకటేశ్వర నిలయానికి ఎప్పుడైనా వెళ్ళారా?

సమా : 10 ఘడియల క్రితం అప్పారావుతో కలసి వెళ్ళాను.

ప్రశ్న : అప్పారావు 2 సంవత్సరాల క్రితం కాకినాడలో జబ్బుపేరు 'వెంకటేశ్వర నిలయం'లో (కాకినాడ మేడ) వున్నారా?

సమా : నాకు తెలియదు.

ప్రశ్న : బుల్లెమ్మ (6వ ముద్దాయితో) ఎప్పుడు మాట్లాడలేదు?

సమా : మాట్లాడలేదు.

ప్రశ్న : మీ రన్నా కారణం అన్నా ముత్యాలరాజు బాతరు చేయరు?

సమా : అవును.

ప్రశ్న : అందువల్ల మీరు వారింటికి ఎప్పుడూ వెళ్ళరు?

సమా : కుదురుంటే వెళ్ళాను.

ప్రశ్న : మంగాయమ్మ మీరు కజిరు ఎంతు. బాతరు చేయరు.?

సమా : కజిరు పంపుతారు. అప్పుడప్పుడు.

ప్రశ్న : బంగారుబాబుగారు అప్పారావు కొన్ని మీకు కూతురు పెళ్ళాల్టి పేరిట కొన్నారు తెలుసా?

సమా : అవును కొన్నారు.

ప్రశ్న : అయినకు ఇంకా నివాసంకాలేదు?

సమా : కాలేదు.

ప్రశ్న : బంగారురాజు అత్తగారు బెండపూడే కదా?

సమా : అవును.

ప్రశ్న : బంగారు రాజు, వరహాలమ్మ బెండపూడి వచ్చినప్పుడు మంగాయమ్మ యింటికే వస్తారు కదా?

సమా : అంతకు ముందు వచ్చేవారే గాని 10 నెలలనుండి రావటం లేదు.

ప్రశ్న : విశాలాక్షి పేరిట అప్పారావు భూమికొని ఎన్ని సంవత్సరాలయింది?

సమా : 10 సంవత్సరాలయింది.

ప్రశ్న : విశాలాక్షి బెండపూడిలో వుంటుందా?

సమా : కాకినాడలో అమ్మగారి వద్దనే వుంటుంది.

ప్రశ్న : మంగాయమ్మ ముత్యాలరాజులకు రాకపోకలు బాగా సమానాలు అన్నకు సైగా వుంటాయా?

సమా : నాకు తెలియదు.

ప్రశ్న : బ్యాంకు ఆఫీసుకు ఆయన ఎంత ఖర్చు పెట్టాడో మీకు స్వయంగా తెలుసా?

సమా : మంగాయమ్మ బ్యాంకు ఆఫీసుకు అడిగా మనారు 8 సంవత్సరాల క్రిందట యిలా ఖర్చు అయిందని మంగాయమ్మే చెప్పింది.

ప్రశ్న : మంగాయమ్మ పంచాయితీలో గాని సమితిలో గాని మెంబరు కాదు?

సమా : సభ్యత్వం లేదు.

ప్రశ్న : బ్యాంకు ఆఫీసు మీ వూరికి కావాలి కోటమంజూరుకు రావలెనా అని తగాదా వచ్చింది.

సమా : అవును.

ప్రశ్న : కోటమంజూరులో వుండాలని తుని ఎం. ఎల్. ఏ. ప్రయత్నం చేశారా?

సమా : నాకు తెలియదు.

ప్రశ్న : 1967 సంవత్సరంలో తుని ఎం. ఎల్. ఏ. బుల్లిబాబు వైపు పని చేశారా?

సమా : నేను ఎవ్వరి వైపు పని చేయలేదు.

ప్రశ్న : మీ కుటుంబం వారంతా బుల్లిబాబు వైపు పని చేశారా?

సమా : నాకు తెలియదు.

ప్రశ్న : మంగాయమ్మ కాతా జనార్దనరావు వైపు పనిచేశారని తెలుసు?

సమా : తెలుసు.

ప్రశ్న : అప్పారావు తుని బుల్లిబాబుకు సహాయం చేశారా?

సమా : అవును.

ప్రశ్న : బుల్లిబాబుకు డబ్బు కూడా యిచ్చారా?

సమా : లేదు.

ప్రశ్న : బుల్లిబాబుగారు మీ బోటి సాక్షులందరిని సప్లయి చేస్తున్నారు?

సమా : లేదు.

ప్రశ్న : మీరు 22 మార్చిన అనగా (అప్పారావు చని పోయిన రోజున) మీరు వెళ్ళటప్పటికి మంగాయమ్మగారి యింట్లో జనం చాలా మంది వున్నారా?

సమా : చాలా మంది వున్నారు.

ప్రశ్న : అక్కడికి వెళ్ళి చూచిన తర్వాత మీరు చూచిన విషయాలను మీ రిపోర్టులో వ్రాశారా. లేక గంట్రెడ్డి రాములు చెప్పిన విషయాలను వ్రాశారా?

సమా : నేను చూచింది, రాములు చెప్పింది అంతా కలిపి వ్రాశాను.

నాకు కబురు తెలియగానే ముత్యాలరాజుయింటికి పోయే ఎలెక్ట్రిక్ కనెక్షన్ తీసివేయమని హెల్పర్ చొక్కాలింగంతో చెప్పా.

ప్రశ్న : మీరు వెళ్లేటప్పటికి లైటు వున్నాయా?

సమా : కచేరి సావడిలో లైట్లు వెలగటం లేదు. వెనుక యింట్లో లైట్లు వెలుగుతున్నాయి.

ప్రశ్న : అప్పారావు తల్లి కొత్తింట్లో ధాన్యపు గోడవున్ వున్న యింట్లో వుందా? (బెండపూడిలో అప్పారావుకు రెండిళ్ళున్నాయి)

సమా : అవును.

ప్రశ్న : అక్కడ ఎంత సేపు వున్నారు?

సమా : గంటసేపు వున్నాను.

ప్రశ్న : అప్పారావుకు కారు వుంది. డ్రయివరు వున్నాడు?

సమా : కారు వుంది. డ్రయివరు వున్నాడు.

ప్రశ్న : అప్పారావు కుటుంబం కాకినాడలో వున్నారుకదా. వారికి కారుపంపించాలని ఏమైనా మీకు ప్రయత్నించారా?

సమా : లేదు.

ప్రశ్న : ఆ రోజుకు స్మైనర్ వెంకట్రావు వూళ్లో వున్నారా?

సమా : లేరు.

ప్రశ్న : స్మైనర్ వెంకట్రావుకోసం డ్రయివరు చేత కారుపంపి పిలిపించారా?

సమా : లేదు.

ప్రశ్న : స్మైనర్ వెంకట్రావు ఆ రాత్రి వచ్చాడా?

సమా : రాలేదు.

ప్రశ్న : వాసిరాజు కుమారుడు వెంకట్రావు వచ్చాడా?

సమా : అప్పారావు తల్లి యింటికి వచ్చాడు.

ప్రశ్న : అన్నవరం సబ్‌ఇన్‌స్పెక్టరు మిమ్మల్ను విచారించారా?

సమా : అవును.

ప్రశ్న : అన్నవరం సబ్‌ఇన్‌స్పెక్టరు మీ వద్ద శవాన్ని చూచిన తరువాత శవంపై ఎలక్ట్రిక్ వైరును చూచిన తరువాత లైన్‌మెన్‌లో చెప్పినాను అని ఎస్. ఐ.కి చెప్పినారా?

సమా : అలాగే చెప్పినాను.

ప్రశ్న : కత్తిరించబడిన వైర్ ముక్క చూచి యిది ఎక్కడిది అని అడిగారు?

సమా : మంగాయమ్మ యింటికి కచేరి సావిడి.

ప్రశ్న : ఎలా తీశారు.?

సమా : తెలియదు.

ప్రశ్న : దక్షిణం వైపు తీగె?

సమా : రబ్ చేశారు.

ప్రశ్న : లేగలు దేనితో కొలిచారు?

సమా : దేవుతో కొలిచాము.

ప్రశ్న : మీ పంచాయితీ తునికి మీరు గాని, మీకు తెలిసిన వారుగాని వెళ్ళారా?

సమా : వెళ్ళలేదు.

ప్రశ్న : శవాన్ని ముత్యాలరాజు యింటి వద్ద మీరు లేరు.

సమా : వున్నాను.

ప్రశ్న : తిరి పక్షత్రం మంచిది కాకపోతే యింట్లో శవం వుంటే యిల్లువదలి పెట్టి పోవాలని ఆచారం వుందా?

సమా : ఆచారం వుంది. రెండు నెలలో అరు నెలలో అలా వుంటుంది.

ప్రశ్న : స్థూలకాయుడైన అప్పారావు శవాన్ని 5,6 గురు మనుష్యులు పట్టుకొని రావటానికి వీలులేక ముఖద్వారం నుండి కాక పక్కద్వారాన తీసుకెళ్ళారు?

సమా : వీలులేక కాదు.

ప్రశ్న : ట్రాక్టరు లోపలికి తెచ్చి శవాన్ని తీసుకు వెళ్ళారు.

సమా : ట్రాక్టరు లోపలికి రాలేదు. బాడు తెచ్చు కొమ్మలు అడ్డం వున్నాయి.

ప్రశ్న : అప్పారావుకు మీకు స్వాధీనం చేసుకొని యిచ్చటానికి సిరాకరించినందున ట్రాక్టరులో తీసుకు వెళ్ళాల్సి వచ్చింది?

సమా : మేము అభ్యంతరం చెప్పలేదు.

ప్రశ్న : ముత్యాలరాజు బెండపూడిలో మీ బంధువులా? కుటుంబాలవారు మరెవ్వరు బంధువులు లేరు?

సమా : ఆయన తమ్ముడు వారున్నారు. నాట్లాడుకుంటూనే వున్నారు.

ప్రశ్న : మీ మద్దుకూరి కుటుంబాల వారంతా శవాన్ని ముట్టుకోము అంటేనే శవాన్ని ట్రాక్టరు మీద తీసుకు వెళ్ళవలసి వచ్చింది?

సమా : కాదు.

ప్రశ్న : ముత్యాలరాజు (2వ ముద్దాయి) బుల్లెమ్మ (6వ ముద్దాయి) శవాన్ని తీసుకుని వెళ్ళటం విషయంలో మీరు చెప్పిందంతా అబద్ధం. మీరు అబద్ధం సాక్ష్యం చెప్పుతున్నారు?

సమా : కాదు. నేను చెప్పిందంతా నిజం.

ప్రశ్న : మీరు, స్మైనర్ వెంకట్రావు బాపిరాజుగారి కుమార్డు వెంకట్రావు కలిసి చొక్కాలింగం(ఎలెక్ట్రిక్ హెల్పర్) సహాయంతో గ్రామమంతా విద్యుద్దీపాలు లేకుండా చేసి అప్పారావు యింట్లో యినప్పెట్టెలోనుంచి డబ్బు, బంగారం దొంగిలించి ఆ డబ్బులోనే యీ కేసుకు సొక్కుదను సప్లయి చేయటానికి ఖర్చు పెడుతున్నారు?

సమా : అబద్ధం.

4వ ముద్దాయి న్యాయవాది శ్రీ ఎం. సుందరరావ్ కూడా క్రాస్ పరీక్ష చేశారు.

ప్రశ్న : మామ్మ పత్రానికి మీ యింటికి ఎంత దూరం?

సమా : ఒక ఫర్లాంగు.

ప్రశ్న : సి. ఐ. డి. వారు దర్యాప్తుకు ఎన్ని పర్యాయములు వచ్చారు. వారిని తీసుకురావటానికి ఆర్డర్లు ఏమైనా పెట్టారా?

సమా : నాకు తెలియదు.

ప్రశ్న : మీరు, స్మైనర్ వెంకట్రావు, తుని ఎం. ఎల్. ఎ. హైదరాబాదు వెళ్ళి సి. ఐ. డి. దర్యాప్తు కావాలని చెప్పుకున్నారా ?

సమా : లేదు.

ప్రశ్న : తల్లం రావు, వక్కా సన్యాసి వగైరాలను సి. ఐ. డి. వారు వచ్చిన రోజున వారు

(మిగతా 6 వ పేజీలో)

కుటుంబము — చిన్న కుటుంబము సుఖమైన కుటుంబము

కేంద్ర కుటుంబ నియంత్రణ దళమున్నది

లేడీ డాక్టర్లు

కావలెను

70 లేడీ డాక్టర్ల ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ దరఖాస్తులు 1968 సెప్టెంబరు 15 వ తేదీవరకు దాఖలుచేయవచ్చును, దరఖాస్తుయందు అభ్యర్థుల వయస్సు, అర్హతలు, అనుభవము, నివాసము చేయు రాష్ట్రము పేరు, వివరములు తెలుపుచూ, యోగ్యతాపత్రముల అటెస్టెడ్ కాపీలు కూడా జతపర్చవలెను.

అర్హతలు : 1956 ఇండియన్ మెడికల్ కౌన్సిల్ చట్టము నందలి మొదటి లేక రెండవ షెడ్యూలునందు లేక మూడవ షెడ్యూలు II వ భాగమునందు (లైసెన్షియేట్ అర్హతలు కావి) తెలుపబడిన మేరకు గుర్తింపబడిన మెడికల్ క్వాలిఫికేషన్ పొందియుండవలెను. మూడవ షెడ్యూలుయొక్క II వ భాగంనందలి విద్యార్థులు పొంది యున్నవారు, 1956 ఇండియన్ మెడికల్ కౌన్సిలు చట్ట

# విశాఖ బీచ్‌లో సముద్రపు కోత నిరోధానికి చర్యలు

## నిపుణులసంఘం సిఫార్సులు వీలైనంత త్వరలో అమలు: డా॥ కె.ఎల్. రావు హామీ

విశాఖపట్టణం, సెప్టెంబర్ 6: విశాఖపట్టణం బీచ్‌లో సముద్రపు కోత సమస్య పరిశీలనకు తాము పంపిన నిపుణుల బృందం సిఫార్సులను సాధ్యమైనంత త్వరలో అమలు చేయడం జరుగుతుందని కేంద్ర నీటి సారుదల, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న ఇక్కడ చెప్పారు.

బీచ్‌లో సముద్రపు కోతకు గురియైన ప్రాంతాన్ని డాక్టర్ రావు నిన్న పరిశీలించారు.

సముద్రపుకోతకు గురియైన ప్రాంతంలో భద్రత, రాళ్లుపేయాలని ఒక సూచన వచ్చిందనీ, ఆ ప్రాంతంలో మూడు అడుగులలోతున రాళ్లు విరిచిందనీ ఆయన అన్నారు.

సముద్రపు కోతను నిరోధించేందుకు అవసరమైన డెడ్జర్లు, ఇతర యంత్రాలు సేకరించేందుకు పోర్టుట్రస్ట్ అధ్యక్షుడు శ్రీ హెచ్. సాంబమూర్తి ప్రయత్నిస్తున్నారని కేంద్రమంత్రి తెల్పారు.

అంతకు పూర్వం డా. రావు పోర్టుట్రస్ట్ అధ్యక్షునితోనూ, లేవు ఇంజనీరింగ్, ఇతర శాఖలకు సిబ్బందితోనూ సముద్రపు కోత నిరోధానికి తీసుకొనవలసిన చర్యలనుగూర్చి చర్చించారు.

విశాఖపట్టణం పురపాలక సంఘం, డా. కె. ఎల్. రావుకు నిన్న సాయంత్రం పౌర సన్మానం జరిపింది. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ జి. వి. రమణ సన్మానపత్రం సమర్పించారు. విశాఖపట్టణంలో సముద్రపు కోతను నిరోధించేందుకు, పట్టణాన్ని మరింత అందంగా తయారు చేసేందుకు కేంద్రం సహాయంచేయాలని ఆయన అర్థించారు.

———:o:———

### ఏలేరు ప్రాజెక్టుకు శాసన సభ్యుని విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 6: శ్రీ ఎల్లా సూర్యనారాయణమూర్తి (ఎం.ఎల్.ఏ.) ఏలేరు రిజర్వాయరు నిర్మాణాన్ని కరువు నివారణ చర్యగా ప్రభుత్వం ప్రారంభించాలని కోరారు.

ప్రజలకు మంచినీరు లేక, పశువులకు గ్రాసం, నీరు లేక బాధపడడం జరుగుతున్నదని, పిఠాపురం, పెద్దాపురం తాలూకాలలో వెంటనే కరువునివారణ పనులు ప్రారంభించాలని కోరారు.

## వరంగల్లులో కాలేజీ స్థాపనకు రు3 లక్షలు వసూలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 6: వరంగల్లులో ఆర్ట్స్, సైన్స్ కళాశాల స్థాపనకు స్థానిక సంఘం మూడు లక్షల రూపాయలు వసూలు చేసిందని డాక్టర్ డి. ఎస్. మూర్తి అధ్యక్షతన సంఘం నిన్న ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని ఆనందనిలయంలో కలిసి తెలియజేసింది.

క్రిందటిదినమునుంచి వరంగల్లులో పని చేస్తున్న స్త్రీలకళాశాలకుగాను 2 లక్షల 88 వేల రూపాయలకు రాయబారవర్గము ఒకటి చెక్కును ముఖ్యమంత్రికి సమర్పించారు. ఈ రాయబారవర్గమువారు విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావును కూడా కలుసుకున్నారు. కళాశాల స్థాపనకు తగుద్రవ్యం సేకరించుతూ పని ప్రారంభించవచ్చునని ప్రభుత్వ ప్రతినిధులు తెలిపారు.

ఈ రాయబారవర్గంలో డాక్టర్ మూర్తి, శ్రీ ధర్మారెడ్డి, శ్రీ మృత్యుంజయలింగం, శ్రీ నరసింహమూర్తి మొదలైనవారున్నారు.

## తిరుపతి సంగీత నృత్య కళాశాల

తిరుపతి, సెప్టెంబర్ 6: "కళలలో ఏ విభాగాన్నయినా ప్రారంభించడానికి తిరుపతి అనువైన ప్రదేశం. తిరుపతి దేవస్థానంవారు సంగీత, నృత్య, వాద్య, హరికథలలో డిప్లొమా, డిగ్రీ కోర్సులలో కళాశాల ప్రారంభించారు. ఇది ముదావహం" అని విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఎల్. బుల్లయ్య అన్నారు. హైదరాబాద్‌లో కళాశాల ప్రారంభిస్తే రెగ్యులర్ తరగతులలో విద్యార్థులు చేరలేదు. అందువల్ల దానిని పార్టు టైం కళాశాలగా మార్చవలసి వచ్చింది. ఉస్మానియా విశ్వవిద్యాలయంవారు గుర్తింపు ఇవ్వలేదన్నారు. సంగీత, నృత్యం నేర్చుకొనే విద్యార్థులు ఆ వ్యాసంగాన్ని కొనసాగించి జనాదరణ పొందాలన్నారు. ప్రిన్సిపాల్ శ్రీ రాజేశ్వరమూర్తి అతిథులకు స్వాగతం చెప్పారు. గాత్ర, వాద్యములలో సాయంతరగతులు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. (స్వ.వి.)

## బెండపూడి హత్య కేసు

(5వ పేజీ తరువాయి)

మామ్మసత్రంకు తీసుకొని వెళ్ళారా?

సమా: నాకు తెలియదు.

ప్రశ్న: మీరు, కరణంగారు, మైనర్ వెంకట్రావు దగ్గరవుండి చిట్టెమ్మకు పురుగులు పట్టించి సాక్ష్యం చెప్పించటానికి ప్రయత్నించలేదా?

సమా: నిజం కాదు.

ప్రశ్న: 4,5 ముద్దాయిలను కాకినాడలో అరెస్టు చేయించటానికి పోలీసువారితో మీపులో మీరు కూడా వెళ్ళారా?

సమా: వెళ్ళలేదు.

ప్రశ్న: 4, 5 ముద్దాయిలను అప్పారావు కాపురంవుండే యింటికివెళ్ళి ట్రయినింగు యిచ్చారు?

సమా: నిజంకాదు.

ప్రశ్న: 4వ ముద్దాయికి అర బస్తా బియ్యం 10 రూపాయలు మీరు యిచ్చారు?

సమా: నిజం కాదు.

ప్రశ్న: పిఠాపురం జైలులో వుండగాకూడా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ద్వారా 75 రూపాయలు బసవ రాజుకు పంపారు?

సమా: అబద్ధం.

ప్రశ్న: వారు కస్టడీలో వుండగా 164కి ముందు పిఠాపురంలో వారిని మీరు మైనర్ వెంకట్రావు రోజు వెళ్ళి కలిసేవారు?

సమా: అబద్ధం.

ప్రశ్న: అప్పారావు చని పోయిన నెల, నెలా 15 రోజుల లోపల అంబాసెడరు కారు కొన్నారా?

సమా: ఆయనకు కారులేదు.

ప్రశ్న: మీరు సర్కిల్ యిన్‌స్పెక్టరు బసవరాజును (4వ ముద్దాయి) 'జీవితం అంతా పోషిస్తాము మేము చెప్పినట్లు చెప్పు' అని అడిగారు?

సమా: అబద్ధం.

ప్రశ్న: 164 స్టేటు మెంటు యివ్వగానే బెయిలు యిప్పిస్తామని చెప్పారు?

సమా: మాకా విషయమే తెలియదు.

ప్రశ్న: లక్ష్మణస్వామిని (5వ ముద్దాయి) మీరు చెప్పినట్లు చెప్తానని చెప్పేదాకా రోజూకొట్టారు?

సమా: అదంతా అబద్ధం.

ప్రశ్న: సాక్షులందరికి మీరు మైనర్ వెంకట్రావు లంచం యిచ్చి అబద్ధం సాక్ష్యం చెప్పిస్తున్నారు.?

సమా: నిజం కాదు.

ప్రశ్న: మీరు గొంతెత్తి అప్పన్న ఒక పార్టీ ముత్యాలరాజు వేరొక పార్టీ?

సమా: మాకు పార్టీలే లేవు. కోర్టు సమయం అయిపోయింది. ఈ సాక్షి విచారణ పూర్తి అయింది.

# అల్పసంఖ్యాకులకు కోటా పద్ధతి

## ఢిల్లీ గోష్ఠిలో పలుదేశాల ప్రాతికూల్యం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6:

**జాతి, మత అల్పసంఖ్యాక వర్గాలవారికి 'కోటా పద్ధతి' ఏర్పాటు చేయడానికి ఇక్కడ జరుగుతున్న జాతివివక్ష గోష్ఠిలో నిన్న పలు దేశాలవారు గట్టి వ్యతిరేకతను తెలిపారు.**

ఈ అల్పసంఖ్యాక వర్గాలకు సమానత్వాన్ని ఎలా సాధించాలి, వారి హక్కులను పరిరక్షించడానికి ఏలాంటి చర్యలను తీసుకోవాలి అన్న విషయాన్ని గురించి నిన్న గోష్ఠిలో చర్చ జరిగింది.

అగ్రజాతులు, మతాలవారి స్థాయికి జాతి మత అల్పసంఖ్యాకవర్గాలవారి ఆర్థిక, సాంఘిక స్థాయిని పెంచడానికి ఏదో ఒక రకమైన రక్షణచర్యలను తీసుకోవాలని చర్చలో పాల్గొన్న వారందరూ అభిప్రాయపడ్డారు. అయితే శాసనసభ స్థానాలు, ఉద్యోగాల విషయంలో మొత్తం జనాభాలో అల్పసంఖ్యాకవర్గాల నిష్పత్తినిబట్టి ఆవర్గాలకు "కోటా పద్ధతిని" ఏర్పాటుచేయడం వారి పురోగతికి అనుగుణమైన చర్యకాదని వక్తలు పేర్కొన్నారు.

నైష్పత్తిక కోటా పద్ధతి అనేది లేకుండా కొంతకాలంపాటు రిజర్వేషన్ ఏర్పాటు చేయాలన్న అభిప్రాయానికి భారత్‌తోసహా కొన్ని దేశాలు సముఖత్వాన్ని వ్యక్తం చేశాయి.

స్వాతంత్ర్యంపచ్చిన దేశాలలో ఆస్వాతంత్ర్యం మూలకంగా వెనుకబడిన అధికసంఖ్యాక జాతివారు రాజకీయ అధికారంలోకి వచ్చినప్పుడు శ్వేత అల్పసంఖ్యాక వర్గంవారి రాజకీయ హక్కుల పరిణామ దశలో కోటా పద్ధతిని ఏర్పాటు చేయడం ద్వారా రక్షించాలని సియారాలియోన ప్రతినిధి సూచించినప్పుడు చర్చ తీవ్ర రూపాన్ని ధరించింది.

నల్లజాతివారు అధికారంలోకివచ్చినట్లయితే తమను పూర్తిగా అణగద్రొక్కివేస్తారని దక్షిణాఫ్రికావంటి దేశాలలో ఉన్నపుడు అధికారంలోవున్న శ్వేత జాతీయుల భయసందేహాలను నివారించడానికై పైఏర్పాటు అవసరమని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

ఇరాన్ ప్రతినిధి ఈ సూచనను వెంటనే ప్రతిఘటించారు. నల్లజాతివారికి అధికారం బదలాయించబడినప్పుడు, శ్వేత జాతీయులు కొన్నేళ్లుగా అన్యాయంగా, అక్రమంగా అనుభవిస్తున్న హక్కులను వెంటనే వదులుకోవాలన్నారు.

సెయారాలియోన్ ఆశించిన విధంగా క్రమానుగతంగా అధికారం బదలాయింపు అనేవి ఎన్నడూ సాధ్యంకాదన్నారు.

సియారాలియోన్ ప్రతినిధి తిరిగి లేచి, ఆఫ్రికాలోని శ్వేత జాతీయులకు యిలాంటి కోటా పద్ధతిని ఏర్పాటు చేయడం వల్ల క్రమబద్ధమైన పురోగతి, శాంతియుత పరిణామంతోబాటు, అనుభవంలేని నల్లజాతి పాలకులు, పరిపాలనా నిర్వహణలో అనుభవజ్ఞులయిన శ్వేతజాతి వారివల్ల ప్రయోజనం పొందడానికి వీలవుతుందన్నారు.

అయితే ఈ కోటా పద్ధతిని రాజకీయ రంగానికి మాత్రమే పరిమితం చేయాలని ఆయన చెప్పారు. ఆర్థిక, సాంఘిక రంగాలలో అలాంటి పద్ధతి ఏదీ వుండరాదన్నారు.

అమెరికా ప్రతినిధి, సియారాలియోన్ ప్రతినిధి అభిప్రాయంతో తాను ఏకీభవించడం లేదన్నారు. రాజకీయ అధికారానికి ప్రాతిపదిక "ఒకవ్యక్తి, ఒకవోటు" అనేది మాత్రమే నన్నారు. అల్పసంఖ్యాకవర్గాల హక్కుల పరిరక్షణకు కోటాపద్ధతి కాకుండా వేరే పద్ధతిని అన్వేషించవలసివున్నదన్నారు.

కోటా పద్ధతిని కుయానా ప్రతినిధి కూడా వ్యతిరేకించారు. అల్పసంఖ్యాక వర్గాలవల్ల గతంలో చూపబడిన వివక్షను తొలగించడానికి కోటా పద్ధతి ఉపయోగపడగలదని ఫ్రెంచి ప్రతినిధి అభిప్రాయపడ్డారు.

అన్నిదేశాలకు ఒకే రకమైన పద్ధతి వుండరాదని టునీసియా ప్రతినిధి చెప్పారు. ఒక ప్రత్యేక దేశం అల్పసంఖ్యాక వర్గాలకోసం ఇతర దేశాలు చేస్తున్న విజ్ఞప్తులను యుగోస్లావ్ ప్రతినిధి తిరస్కరించారు.

యిరా చేయడంవల్ల ఆదేశం సర్వసత్తాక ప్రతిపత్తిలో జోక్యం చేసుకొన్నట్లవుతుందనిఆదేశసమాజంలో చీలికలుతెచ్చగొట్టినట్లవుతుందని ఆయన వాదించారు.

భారత ప్రతినిధి, గోష్ఠి అధ్యక్షుడు అయిన డాక్టర్ ఎ. కృష్ణస్వామి ప్రసంగిస్తూ వెనుకబడిన వర్గాలవారికి విద్యకోసం అప్రెంటిస్‌షిప్ కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించనిదే, రిజర్వేషన్‌వల్ల వారికి ఎలాంటిలాభం వుండదన్నారు.

ఏదో ఒక దేశంలో నీగ్రోలకు భవన నిర్మాణ వ్యాపారంలో ఎక్కువ స్థానం కల్పించాలంటే వారికి పాఠశాలల్లో శిక్షణ వసతులను కల్పించాలన్నారు. జాతి వివక్షకు గురి అయ్యే వారి విషయంలో రక్షణ చర్యలను తీసుకోవాలని ఆయన సూచించారు.

———:o:———

బొంబాయి, సెప్టెంబర్ 6: బొంబాయి, ఢిల్లీల మధ్య, బొంబాయి—అహమ్మదాబాద్‌ల మధ్య రైళ్ల సరాసరి రాకపోకలకు, సూరత్ వద్ద కుంభవృష్టి వానల కారణంగా ఆటంకం ఏర్పడింది. నెల రోజులుగా ఏర్పడిన ఈ ఆటంకం రేపట్నుంచి తొలగించబడుతుంది.

## క్రీడారంగం:

# కంపాలా హాకీ పోటీలలో భారత్ జట్టుకునాల్గో విజయం

కంపాలా, సెప్టెంబర్ 6: ఉగాండాలో పర్యటిస్తున్న భారతీయ ఒలింపిక్ హాకీ జట్టు నిన్న కంపాలా రన్ గార్డియన్ సిఖ్ స్పోర్ట్స్ క్లబ్ జట్టుపై 8—0 గోలులతో గెలిచింది.

హర్విందర్ నాలుగు గోలులు, గురు ఇన్స్ఖాన్, తర్సేన్, బగల్‌లు మిగిలిన గోలులు చేశారు. భారత్ జట్టు ఉగాండాలో విజయం సాధించడం ఇది నాల్గోసారి.

### అమెరికా టెన్నిస్ ఆర్జోన్స్‌పై వర్జీనియా వాడే గెలుపు

ఫారెస్ట్‌హిల్స్, న్యూయార్క్ సెప్టెంబర్ 6: ఇక్కడ జరుగుతున్న అమెరికా హోప్‌మన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో స్త్రీల సింగిల్స్ సెమీఫైనల్స్‌లో బ్రిటన్‌కు చెందిన వర్జీనియావాడే, బ్రిటన్‌కు చెందిన సీడింగ్‌లో రెండవస్థానంలో వున్న ఆనే జోన్స్‌ను 7—5, 6—1 స్కోరుతో వోడించింది.

పురుషుల సింగిల్స్‌ఫైనల్స్‌లో ప్రొఫెషనల్ ఆటగాడు పాంచోగాంజేల్స్, ఆస్ట్రేలియాకుచెందిన టానీహోచ్‌ను 8—6, 6—4, 6—2 స్కోరుతో వోడించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకొన్నాడు.

నెదర్లాండ్స్‌కు చెందిన టామ్ వోక్కర్ బ్రిటన్‌కు చెందిన పీటర్‌కర్డిన్‌ను 8—6, 2—6, 6—3, —2 స్కోరుతో వోడించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకొన్నాడు.

స్త్రీల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో బిల్లీజీన్‌కింగ్ మార్గారెట్‌విక్‌ను 6—0, 3—6, 6—3 స్కోరుతోను, మేరియా బ్యూనో మిసెస్‌కోర్ట్‌ను 7—5, 2—6, 6—3 స్కోరుతోను వోడించారు.

### జపాన్, భారత్‌ల మధ్య డేవిస్‌కప్ టెన్నిస్ పోటీలు

టోక్యో, సెప్టెంబర్ 6: జపాన్, భారత్‌లమధ్య తూర్పుమండలం డేవిస్‌కప్ టెన్నిస్ పోటీల ఫైనల్స్ సెప్టెంబర్ 21 నుంచి 23 వరకు టోక్యోలో జరుగుతాయని జపాన్ లాన్‌టెన్నిస్ సంఘం ప్రకటించింది.

1955 బో ఉత్తర అమెరికా మండలం నుంచి తూర్పు మండలానికి జపాన్ బదలాయించబడినప్పటినుంచి జపాన్ భారతదేశంతో పోటీపడడం ఇది ఎనిమిదవసారి.

భారత్‌జట్టులో రామనాథన్‌కృష్ణన్, ప్రేమజిత్‌లాల్, గౌరవమిశ్రా జైదీప్‌ముఖర్జీలు వుంటారు.

సెప్టెంబర్ 20 న ప్రధాని ఇసాకో సాటో నివాసంలో 'డ్రా' తీస్తారు.

## నాగా అస్సాం సరిహద్దులు

### అంగామి జ్ఞప్తి

కొహిమా, సెప్టెంబర్ 6: అస్సాం నాగాలాండ్‌ల మధ్య సరిహద్దు గీతను నిర్ణయించేందుకు ఒకసరిహద్దు సంఘాన్ని నియమించాలన్న తమ కోర్కెను నాగాలాండ్ ముఖ్యమంత్రి శ్రీయుత యస్. అంగామీ పునరుద్ఘాటించారు.

తరతరాలుగా అస్సాం నాగా భూములమధ్య ప్రవర్తమానమై వస్తూవున్న స్నేహం నాగా సరిహద్దుల అతిక్రమణకు అటంకం కాకుండా పోతున్నదని, పీటిని నిరోధించేటందుకు సరిహద్దులను ఖచ్చితంగా నిర్ణయించటమే మార్గమని, శ్రీ అంగామీ పేర్కొన్నట్లు అధికార ప్రకటన తెలుపుతున్నది.

# 67 లో ప్రపంచ వరిపంట 18 కోట్లటన్నులు

పెరాదెనియా (సింహళం), సెప్టెంబరు 6: 1967 వ సంవత్సరం ప్రపంచంలో వరిపంట 18 కోట్ల టన్నులు పండింది. ఇది రికార్డు. ఈ పంట మొత్తంలో ఉత్తర వియత్నాం, ఉత్తర కొరియా, చైనాల వివరాలు కలుపబడలేదు. వీటి ఎగుమతులే వది లక్షల టన్నుల దాకా వుంటుంది.

మంచి వర్షాలతోపాటు ఎక్కువ దిగుబడి విత్తనాలు, ఎక్కువ ఎకరాలలో సేద్యం జరగటం మొదలైన అంశాలన్నీ యీ వరి పంటకు దోహదించాయని ఆయన అన్నారు.

# హైద్రాబాద్ కార్పొరేషన్‌లో శ్రీపక్షపాత పెరుగుదల

## ప్రతిపక్ష నాయకుడు గోస్వామి ఆరోపణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 6: హైదరాబాద్ నగరపాలక సంఘం పరిపాలన ఆశ్రిత పక్షపాతం, అవినీతితో త్వరత్వరగా దిగజారిపోతున్నదని ప్రతిపక్ష నాయకుడు శ్రీ దేవేంద్రపురి గోస్వామి (ఎస్.ఎస్.పి.) నేడిక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు.

ముఖ్యంగా ఇటీవలి కాలంలో, సర్వసభ్య సంఘాన్ని, నిబంధనలను అలక్ష్యం చేయడం జరుగుతున్నదని, ప్రభుత్వ జోక్యం పెరుగుతున్నదని ఆయన అన్నారు.

అలాంటి సందర్భాలను ఉదహరిస్తూ, పెక్కు లక్షల రూపాయల విలువైన కంట్రాక్టులను ఇవ్వడంలో స్థానిక సంఘం అనుసరిస్తున్న మార్గాన్ని ఆయన విమర్శించారు. పెండర్లను పిలిచి కంట్రాక్టులు ఇవ్వడం ఆచారమై ఉండగా, సంప్రదింపులు ప్రాతిపదికగా కంట్రాక్టులు ఇవ్వడం జరుగుతున్నదని ఆయన అన్నారు. ఇందులో అర్హతలేని పలు రూపాయల విలువగల కంట్రాక్టులుకూడా ఉన్నాయి. ఇదంతా సర్వసభ్య సంఘపు నిబంధనలకు వ్యతిరేకంగా చేయటం జరిగింది. ఈ యూహక్తు వ్యవహారాన్ని క్షుణ్ణంగా దర్యాప్తు జరిపించాలని ఆయన కోరారు.

నగరపాలక సంఘం నిర్మాణాల సంఘం చాలా పక్షపాత బుద్ధితో వ్యవహరిస్తున్నదని ఆయన ఆరోపించారు. బడ్జెట్‌లో 50 లక్షల రూపాయలు నిబంధనై ఉండగా, గత నిర్మాణాల సంఘం 87.91 లక్షల రూపాయల నిర్మాణాలను మంజూరు చేసిందని ఆయన చెప్పారు. రు. 50 లక్షల రూపాయలలో అత్యధిక భాగం ఒక నియోజక వర్గం కోసం ఖర్చు చెయ్యబడగా, రెండు నియోజకవర్గాలకు 5 లక్షల రూపాయల చొప్పున ఆదేశించబడ్డారు.

నగరపాలక సంఘంలో సభ్యులు ఈ విధంగా ఉండడానికి బాధ్యత ప్రభుత్వానిదే నని చెబుతూ, ఆర్థిక కేటాయింపులు జరిపేటప్పుడు రోడ్డు, డ్రయినేజి, మురికివాడల వంతగానే నిర్లక్ష్యం చేయబడుతుందనీ, ప్రభుత్వం పట్టణంపై మంత్రోపదేశాన్ని గుప్పిస్తుందని ఆయన అన్నారు.

# నేడే ఉదయం ఆటతో ప్రారంభం!

మినర్వా మచిలీపట్టణం

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుస్తూంది!

శ్రీ సరస్వతి విశాఖపట్టణం

శ్రీ కృష్ణా పిక్చర్ ప్యాలెస్ - రాజమండ్రి

ఎ. యన్. జోహార్, సోనియాసాహిని, రాజేంద్రనాథ్, కె. యన్. సింగ్

సంగీతం: ఉషా ఖన్నా

దర్శకత్వం: మహమ్మద్ హుస్సేన్

పూర్ణా ప్రొడక్షన్స్ విడుదల

మీరు విశాఖపట్టణమునకు విచ్చేసినప్పుడు పూర్ణా గ్రూప్ హోటల్స్‌ను గుర్తుంచుకోండి!

SUVARNA


నేడే చూడండి!
ఉదయం ఆటతోప్రారంభం
విజయవాడ..శ్రీనివాసమహాల్
అతి త్వరలో..గుంటూరు..నాజ్ అప్సర
(శ్రీకృష్ణ ఫిల్మ్స్)

విశ్వజిత్ సప్నా
విశ్వజిత్ వెంకటేష్
ప్రాణ్ నాగిరా
జానీవాకర్ మల్లిక

కహీదిన్ కహీరాత్
మ్యూజిక్ జి.పి.నాయ్యార్
ఈస్ట్‌మన్‌కలర్
ఎడిటింగ్ దర్శన్ వెరైటీ లేజ్
నిన్న సస్పెన్స్ థ్రిల్ క్రైమ్ థ్రిల్లర్
NAURANG

రైతుసోదరులారా!
అన్ని పైరులకు చీడలు లేకుండుటకు, అత్యధిక పంటలకు ఎల్లప్పుడు.
పారామార్ 50% ఇ.సి.నే వాడండి!
(ఇథైల్ పరాథియాన్)
ISI మార్కు గ్యారంటీగల ఈ పారామార్ 50% ద్రావకము అన్ని పైరులపైనను పలురకముల చీడలకు బాగుగా పనిచేయును.
పారామార్‌కు సాటిమైన మా యీ క్రింది మంచిరకములైన ఇతర మందులపైననే ఆధార పడండి.
హెక్సాథియాన్. 20% ఇ.సి.
మాలాథార్. 50% ఇ.సి.
హెక్సాడిన్. 20% ఇ.సి.
హెక్సాథేన్. 65% వె.ప. (జైనెబ్)
కూప్రమార్. 50% వె.ప.
భారత్ పల్వరైజింగ్ మిల్సు (ప్రైవేట్) లిమిటెడ్.
బొంబాయి-25. మద్రాసు-19.
మీ అవసరములకు: మా ఆఫీసు, బ్రంకు రోడ్డు, గుంటూరు-4 ను సంప్రదించండి.
ELEGANT



నేడు శనివారం
యస్.వి.యస్. ఫిల్మ్స్
కవిసోచ్చిన అదృష్టం
SVS FILMS
నిర్మాత: యం.జగన్నాథరావు
దర్శకత్వం: కె.విశ్వనాథ్ B.Sc.,
విడుదల!
ఆంధ్ర: జ్యోతి
నైజాం: ఉషా
సీడెడ్: నవభారతి
మైసూర్: శివశంకర
JOTHEE


Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press GandhiNagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad Phone: Vijayawada 5667 5226.